తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
09 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 252
పేజీలు: 8
వెల రూ.5.00


Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna

# కేసీఆర్ కాలం చెల్లిన ఔషధం

- కేసీఆర్, గురించి ప్రజలు మర్చిపోయారు
- కాళేశ్వరంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



**తరంగాలు/ హైదరాబాద్:** కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం చిట్‌చాట్‌లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసిందని చెప్పారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించిందని గుర్తు చేశారు. హైకోర్టు అంశాలను కేబినెట్‌లో లేదా అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. కృష్ణా .జలాల విషయంలో కేసీఆర్ చిత్తశుద్ధిని ప్రజలు చూశారని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారన్నారు. కేసీఆర్, గురించి ప్రజలు మర్చిపోయారని తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత ఏంటో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ కాలం చెలిన ఔషధమని పేర్కొన్నారు. విపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. మిషన్ భగీరథపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఉద్యోగ నియామకాల విషయంలో తాము ఎంతో స్పష్టతంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు రాజ్యసభ ఎన్నికల్లో ఎవరు పోటీచేస్తారనేది.. అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామని తెలిపారు.



## శ్రీశైలం డ్యామ్‌ని సందర్శించిన ఎన్డీఎస్ఏ, కేఆర్ఎంబి సభ్యుల బృందం

**తరంగాలు/నంద్యాల :** ఎన్డిఎస్ఏ చైర్మన్ వివేక్ త్రిపాఠి, సాంకేతిక సభ్యుడు రాకేష్ కశ్యప్, కెఆర్ఎంబి సంబంధించిన 10 మంది బృంద సభ్యులు జలాశయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన సభ్యుల బృందానికి డ్యామ్ ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి, పలువురు డ్యామ్ ఇంజనీర్లు స్వాగతం పలికారు. ముఖ్యంగా శ్రీశైలం జలాశయం కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకురానున్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి నిల్వలు వినియోగపై పూర్తిస్థాయిలో నిపుణుల మిగతాది 2లో

## వేడెక్కుతున్న ప్రపంచం

- 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు
- యురోప్‌కు వాతావరణ శాఖ తాజా నివేదిక

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో టెంపరేచర్లు నమోదు అయ్యాయి. గడిచిన 12 నెలలూ.. భూభాగం అంతటా 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తాజా రిపోర్టులు వెల్లడిస్తున్నాయి. యురోప్‌కు చెందిన వాతావరణ శాఖ నిపుణులు ఈ నివేదికలను రిలీజ్ చేశారు. ఇది నిజంగా మానవాళికి వార్నింగే అని పేర్కొన్నారు. ఈయూకి చెందిన కొపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ ఈ రిపోర్టును రిలీజ్ చేసింది. 2023 ఫిబ్రవరి నుంచి 2024 జనవరి వరకు నమోదు అయిన ఉష్ణోగ్రతల ఆధారంగా ఈ విషయాన్ని చెప్పారు. 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదు అయినట్లు సీ3ఎస్ పేర్కొన్నది. తుఫాన్లు, కరువు, కార్చిచ్చులతో అన్ని ప్రాంతాల్లోనూ వాతావరణ మార్పులు చోటుచేసుకున్నాయి. ఎల్ నినో వెదర్ ప్రభావం కూడా సముద్రాలపై పడింది. ముఖ్యమంతా పసిఫిక్ మహాసముద్రంలో మార్పులకు కారణమైంది. గ్లోబల్ రికార్డుల ప్రకారం 2023



## తెలంగాణ గురుకుల టీచర్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల

వివరాలు 02లో..

## వైఎస్ షర్మిలకు భద్రత పెంపు

వివరాలు 02లో..

## రాజ్యసభ అభ్యర్థుల పేర్లు ఖరారు చేసిన వైసీపీ

వివరాలు 02లో..

## జర్నలిస్టులపై ప్రభుత్వాలు సానుకూలంగా ఉండాలి


- ఎక్రిడేషన్ కార్డ్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఉచిత వైద్యసేవలు అందేలా కృషి
- ప్రొఫెసర్ కోదండరాం



**తరంగాలు/ హైదరాబాద్ :** విద్య, వైద్యం వంటి కనీస అవసరాలు కూడా లేక జర్నలిస్టులు అనేక అవస్థలు పడుతున్నారని జనసమితి వ్యవస్థాపకులు తెలంగాణా సాధకుడు, శాసనమండలి సభ్యులుగా ఇటీవలే నామినేట్ అయిన కోదండరాం అన్నారు. డిజెఎఫ్ జాతీయ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జర్నలిస్టుల సమస్యలపై స్పందించారు. జర్నలిస్టులపై ప్రభుత్వాలు మిగతాది 2లో

## హడలెత్తిస్తోన్న మంకీ వైరస్

- ఫీవర్‌తో రెండు మరణాలు..
- చికిత్స లేదు నివారణే మార్గం
- గోవా, మహారాష్ట్ర సహా కర్ణాటకలో అత్యధికంగా కేసులు




**న్యూఢిల్లీ:** ఎక్కడోచోట ఏదొక వైరస్ కేసులు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా మన దేశంలో అనేక రాష్ట్రాల్లో మంకీ ఫీవర్ కేసులు పెరుగుతూ ఆందోళన పెంచుతున్నాయి. గోవా, మహారాష్ట్ర సహా కర్ణాటకలో అత్యధికంగా కేసులు నమోదవుతున్నాయి. ఒక్క కర్ణాటకలోనే ఇప్పటివరకు 64కి పైగా మిగతాది 2లో

## ఇప్పట్లో పార్టీ స్థాపన లేదు

- నటుడు విశాల్




**చెన్నై:** తాను రాజకీయ పార్టీ స్థాపించనున్నట్లు జరుగుతున్న ప్రచారానికి సినీ హీరో విశాల్ ఫుల్‌స్టాప్ పెట్టారు. అయితే, భవిష్యత్తులో ఏదేని నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి వస్తే ప్రజల్లో మిగతాది 2లో



## ఐదేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి

- ఇంటి ముందు ఆడుకుంటుండగా ఘటన..
- బాలుడికి తీవ్ర గాయాలు..ఆసుపత్రికి తరలింపు..
- వీధి కుక్కల బెడద నుంచి రక్షించాలని మొర పెట్టుకుంటున్న స్థానికులు..

07లో..



జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
శుక్రవారం, 09-02-2024

## శ్రీశైలం డ్యామ్‌ని సందర్శించిన ఎన్డీఎస్ఏ, కేఆర్ఎంబి సభ్యుల బృందం

- మొదటి పేజి తరువాయి

బృందం అధ్యయనం చేస్తుంది. జలాశయం భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి జలాశయం వివరాలను డ్యామ్ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. అలానే 2009 లో జలాశయం వరదలపై అధికారులతో తెలుసుకొని డాయగ్రామ్స్ పరిశీలించారు. అలానే జలాశయం డ్యామ్ గేట్లు, గ్యాలరీ, రోప్స్, డ్యామ్ ముందు ఏర్పడిన ప్లాంజ్ పుల్ (పెద్ద గొయ్యి) గురించి అలానే డ్యామ్ ముందుగల గేట్లను పరిశీలించి అధికారులతో చర్చించారు. డ్యామ్ భద్రత ఎలా పని చేస్తుందని అరా తీశారు పరిశీలన అనంతరం డ్యామ్ అధికారులతో రేపు ఉదయం సమావేశం నిర్వహించనున్నారు. పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రాజెక్టు సిఈ కబీర్ బాషా నేషనల్ జలశక్తి సూచనల మేరకు డ్యాం నేషనల్ సేఫ్టీ అథారిటీ డ్యామ్ పరిశీలనకు వచ్చారని వివేక్, విటల్ ఆధ్వర్యంలో డ్యామును పరిశీలించారని డ్యామ్ స్థితి గతి ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్లాంజ్ పుల్ పరిస్థితి ఎలా ఉంది దానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై పరిశీలన చేశారని ప్లాంజ్ పుల్ మరీ లోతుగా గోయి పడకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. అంతేకాదు మూడు గ్యాలరీలు పరిశీలించి వాటి సీపీసీ ఎలా వస్తుంది ఎలా అందజేస్తున్నారని డ్యామ్ గేట్లు ఎలా ఆపరేటింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

## జర్నలిస్టులపై ప్రభుత్వాలు సానుకూలంగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

సానుకూలంగా ఉండాల న్నారు. వారికి విద్య వైద్యంతో పాటు వారికి నివాస యోగ్య మైన స్థలాల కేటాయింపులు జరగాల్సి ఉందన్నారు. కార్పోరేట్ విద్యాల యాలలో జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇప్పటికే అమలు లో ఉన్నదని కానీ అది కూడా సరిగా అమలు కావటం లేదన్న విషయాలు నా దృష్టికి వచ్చాయని వాటి ప్రామాణికతలలో కూడా మరింత వెసులుబాటు కలిగేలా ప్రయత్నం చేయాల న్నారు. అలాగే ఎక్రిడేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఉచితంగా వైద్య సేవలు అందేలా కృషి చేద్దామన్నారు. ఈ మేరకు తగిన ప్రతిపాదనను తన వద్దకు తీసుకు వస్తే సంబం ధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో సానుకూలం గా ఉందని త్వరిత గతిన జర్నలిస్టులకు మంచి జరుగుతున్నదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## వేడెక్కుతున్న ప్రపంచం

- మొదటి పేజి తరువాయి

హాటెస్ట్ ఇయర్‌గా రికార్డు అయ్యింది. 1850 తర్వాత ఆ స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా ఎండలు మండిపోయినట్లు రిపోర్టు ద్వారా వెల్లడైంది. అధిక ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీలు దాటిపోకూడదని 2015లో ప్రపంచదేశాధినేతలు ప్రామిస్ చేసిన విషయం తెలిసిందే. పర్యావరణంలో పెను మార్పులు జరగకుండా ఉండాలంటే టెంపరేచర్లను అదుపులో ఉంచాలని పారిస్‌లో జరిగిన ఆనాటి ఒప్పందంలో నేతలు అంగకీరించారు. కానీ ఆ అగ్రిమెంట్‌కు చేరువగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. సగటున ఏడాదికి 1.5 డిగ్రీల వేడి పెరగడం శోచనీయమని రాయల్ మెటీరియోలాజికల్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొఫెసర్ లిజ్ బెంట్లే తెలిపారు.

## ఇప్పట్లో పార్టీ స్థాపన లేదు

**- నటుడు విశాల్**

- మొదటి పేజి తరువాయి

ఒకరిగా, ప్రజల కోసం గళం వినిపిస్తానని ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సమాజంలో కొన్నేళ్లుగా నటుడిగా, వ్యక్తిగా, సమాజ సేవకుడిగా తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలతో పాటు హోదా ఇచ్చిన రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గత కొంతకాలంగా తనకు సాధ్యమైనంత మేరకు సాయం చేసేందుకు ఏర్పాటు చేసిన తన అభిమాన సంఘం.. సాదాసీదాగా ఉండరాదన్న భావనలో ప్రజలకు వివిధ రూపాల్లో చేయూత అందిస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, తన తల్లి పేరుతో దేవి చారిటబుల్ ట్రస్ట్‌తో పాటు మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం పేరుతో పేద పిల్లల విద్యాభ్యాసం కోసం సాయం చేస్తున్నట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా, విశాల్ మక్కల్ ఇయ్యకాన్ని రాష్ట్ర, అసెంబ్లీ, విభాగాల స్థాయిలో విస్తరించడమే కాకుండా, తన తల్లిపేరుతో స్థాపించిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన వంతు సాయం చేస్తున్నట్టు గుర్తు చేశారు. అలాగే షూటింగుల కోసం తాను వెళ్లే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థుల పేర్లు ఖరారు చేసిన వైసీపీ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల పేర్లను వైసీపీ ఖరారు చేసింది. విజయవాడ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. వైసీపీ నాయకులు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డి రాజ్యసభ సభ్యులుగా పోటీ చేస్తారని వెల్లడించారు. ఏపీలో మొత్తం 175 స్థానాలకు గాను 151 మంది వైసీపీ శాసనసభ్యులు గెలుపొందారు. మరో 23 చోట్ల టీడీపీ గెలుపొందగా ఒక చోట జనసేన అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్న సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పదవీ కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. దేశవ్యాప్తంగా ఖాళీ అయిన స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు పూర్తి చేసింది. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న తరుణంలో వైసీపీ అభ్యర్థులు ఖరారు చేసి ఎన్నికలకు సిద్ధం అయ్యింది.

# ఆగుతున్న చిన్ని గుండెలు

- **గుండెపోటుతో కన్నుమూసిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని**
- **ప్రాధమిక విచారణలో గుండెపోటుగా నిర్ధారణ**
- **చిన్న పెద్ద అనే తేడా లేకుండా..**



**డెస్క్ :** తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయి. ఆడుతూ కొందరు.. జిమ్ చేస్తూ ఇంకొందరు.. నిద్రలో మరికొందరు.. ఉన్నచోటే కుప్పకూలుతున్నారు. వీరంతా 60 ఏళ్లు నిండిన వారు కాదు. నిండా పాతికేళ్లు కూడా లేని యువకులు కూడా హార్ట్ ఎటాక్‌తో కన్నుమూస్తున్నారు. అప్పటి వరకు యాక్టివ్‌గా కనిపించిన వారు కూడా.. ఉన్నపళంగా పడిపోతున్నారు. గుండె ఆగిపోయి.. చనిపోతున్నారు. మారుతున్న కాలంతో పాటు మానవ జీవన విధానంలో అనేక మార్పులు వచ్చాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా.. కాలంతో పోటీ పడుతూ ఉరుకుల పరుగుల జీవితాన్ని గడుపుతున్నారు. తినే ఆహారపు అలవాట్లు శారీరక శ్రమ అన్ని విషయాల్లో వచ్చిన మార్పులతో వయసుతో సంబంధం లేకుండా వ్యాధుల బారిన పడుతున్నారు. కరోనా వైరస్ వచ్చిన తర్వాత మరింతగా శారీరక మార్పులు చోటు చేసుకున్నాయని తెలుస్తోంది. గత కొంతకాలంగా పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వ్యాధుల బారిన పడుతుండగా.. ముఖ్యంగా గుండెపోటుబారిన పడుతున్నారు. ఆడుతూ, పాడుతూ, కారులో డ్రైవింగ్ చేస్తూ ఇలా రకరకాల సందర్భాల్లో యువతీ యువకులు గుండెపోటుకు గురై,మృత్యుపాలవుతున్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లిలో విషాదం చోటు చేసుకుంది. గుండెపోటుతో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని లాక్షణ్య(13) మృతి చెందింది. మంగళవారం జ్వరం రావడంతో లావణ్య టాబ్లెట్ వేసుకుంది. మరుసటి రోజు బాత్ రూమ్‌కు వెళ్లి అక్కడే లావణ్య కుప్పకూలింది. ఆస్పత్రికి తీసుకెళ్లగా తీవ్రమైన గుండెపోటుతో చనిపోయినట్టు డాక్టర్లు ప్రాధమిక విచారణలో గుండెపోటుగా వెల్లడించారు.

## ప్రతిపక్ష సభ్యుల విమర్శలను ఓపికగా భరించా..

- **శ్రీకాకుళం నుంచి నాలుగవ వ్యక్తిగా ఎన్నికై పనిచేసే అదృష్టం దక్కింది**
- **స్పీకర్ తమ్మినేని సీతారాం**



**తరంగాలు/అమరావతి:** ఉత్తరాంధ్ర నుంచి శాసనసభకు స్పీకర్‌గా శ్రీకాకుళం నుంచి నాలుగవ వ్యక్తిగా ఎన్నికై పనిచేసే అదృష్టం దక్కిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఏపీ అసెంబ్లీ ముగింపు సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రతీసారి నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రతిపక్ష సభ్యులకు సమాన అవకాశాలు కల్పించానన్నారు. ప్రశ్నోత్తరాలకు సమయం ఇచ్చానని.. సభకు జవాబుదారీగా వ్యవహరించినట్లు చెప్పారు. సభాపతిగా ఉన్న సమయంలో అనేక కీలక బిల్లులు ఆమోదం పొందాయన్నారు. విపక్ష సభ్యుల అనుచిత ప్రవర్తనకు బాధితునిగా మారానన్నారు. ప్రతిపక్ష సభ్యులు విమర్శలను ఓపికగా భరించినట్లు చెప్పారు. విపక్ష సభ్యులు ప్రవర్తన తనను బాధించిందన్నారు. విధులు నిర్వర్తించడంలో తనను ఇబ్బందిపెట్టారన్నారు. విపక్షాలు తమ ప్రవర్తనతో శాసనసభ స్థాయిని తగ్గించారన్నారు. సభ గౌరవ మర్యాదలు కాపాడేలా ప్రతీఒక్కరూ ప్రవర్తించాలని స్పీకర్ తమ్మినేని సీతారం సూచించారు.

## రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ కాదని, ఆయన జనరల్ క్యాటగిరీకి చెందినవారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. రాహుల్ గాంధీ ఇలా స్థాయి దిగజారి మాట్లాడతారా అని బీజేపీ సీనియర్ నేత రవి శంకర్ ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. పేదలు, ఎస్సీ, ఎస్టీలు, బీసీలు నరేంద్ర మోదీని తమ నేతగా భావిస్తారని, కాంగ్రెస్ భవిష్యత్ అంధకారంలో ఉండటంతో రాహుల్ ఇలా మాట్లాడుతున్నారని, ఇది సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కాబోయే రెండేండ్ల ముందే ఆయన కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఓబీసీగా నోటిఫై చేసిందని బీజేపీ పేర్కొంది. రాహుల్ గాంధీ అసత్యాలు చెబుతున్నారని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఆరోపించారు. 1999 అక్టోబర్ 27న ప్రధాని నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహించే కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చారని, నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకూ నెహ్రూ-గాంధీ కుటుంబం ఓబీసీలకు వ్యతిరేకమని మాలవీయ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ కులంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అంతకుముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిషాలోని ఝార్సుగుడలో రాహుల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ఓబీసీ క్యాటగిరీలో జన్మించలేదని, గుజరాత్‌లోని తేలి కులంలో ఆయన జన్మించారని చెప్పారు. 2000 సంవత్సరంలో ఆ కులాన్ని బీజేపీ ఓబీసీ క్యాటగిరీలో చేర్చిందని అన్నారు. మోదీ సాధారణ కులంలోనే జన్మించారని, స్వతహాగా ఓబీసీ కాదని రాహుల్ ఆరోపించారు.

## కవితకు మంత్రి కొండా సురేఖ కౌంటర్

**- మాట నిలబెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేక తమపై అక్కసు**



**తరంగాలు/ హైదరాబాద్ :** చైర్మన్ పదవి నుంచి మహేందర్ రెడ్డిని తప్పించి, ఆయనపై వస్తున్న అవినీతి ఆరోపణలపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మహేందర్ రెడ్డి నియామకంపై గవర్నర్‌ను కూడా కలుస్తామన్నారు. అలాగే రాజకీయాల్లో ఉన్న వ్యక్తిని కమిషన్ సభ్యులుగా ఎలా నియమించారని ప్రశ్నించారు అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటరిచ్చారు. మహేందర్ రెడ్డికి అవినీతి మరక ఉంటే ఆయన్ను డీజీపీగా ఎందుకు కూర్చోబెట్టారని ప్రశ్నించారు. ఆయన ఏమైనా లిక్కర్ స్కాం చేశారా? పేపర్లు లీక్ చేశారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను తాము నిలబెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేక తమపై అక్కసుతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుకు అవమానం



**తరంగాలు/హైదరాబాద్ :** బీఏసీలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుకు అవమానం జరిగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన జరుగుతున్న బీఏసీ మీటింగ్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బదులుగా హరీష్‌రావు హాజరయ్యారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఏసీలో మెంబర్ కాకుండా హరీష్ హాజరుకావడంపై అభ్యంతరం తెలిపారు. స్పీకర్ అనుమతితో కేసీఆర్ స్థానంలో హాజరైనట్లు హరీష్‌రావు చెప్పారు. అయినప్పటికీ అలా కుదరదని మంత్రి శ్రీధర్ బాబు తేల్చిచెప్పేశారు. దీంతో చేసేదేమీ లేక బీఏసీ సమావేశం మధ్యలో నుంచి హరీష్‌రావు బయటకు వచ్చేశారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన జరుగుతున్న బీఏసీ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి బలాల, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు హాజరయ్యారు. అసెంబ్లీ పనిదినాలు, ఎజెండాపై బీఏసీలో నిర్ణయం తీసుకోనున్నారు.

## తెలంగాణ గురుకుల టీచర్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల




**తరంగాలు/ హైదరాబాద్ :** గురుకుల టీచర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ జాబితాలను గురుకుల నియామక బోర్డు బుధవారం (ఫిబ్రవరి 7) ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ లో అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసి మెరిట్ జాబితాను చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ గురుకులాల్లో 9,210 పోస్టుల భర్తీకిగానూ గతేడాది ఒకేసారి 9 నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల కోసం దాదాపు 2.5 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది ఆగస్టు నెలలో నెలరోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్షలు నిర్వహించింది. ఆ తర్వాత వెనువెంటనే ప్రాథమిక, తుది ఆన్సర్ 'కీ'లను బోర్డు వెల్లడించింది. అప్పుడే ఫలితాలు వెల్లడించాల్సి ఉండగా సమాంతర రిజర్వేషన్లపై కోర్టులో న్యాయ వివాదం నమోదైంది. దీంతో కొంత కాలయాపన జరిగింది. మంగళవారంతో కోర్టు వివాదం ముగిసింది. ప్రత్యక్ష నియామకాల్లో మహిళలకు ప్రత్యేకంగా రోస్టర్ పాయింట్‌ను మార్కు చేయకుండా ఓపెన్, రిజర్వుడు కేటగిరీల్లో 33 1/3 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని కోర్టు తీర్పు వెలువరించింది. న్యాయ వివాదం ముగియడంతో మెరిట్ జాబితాలను బోర్డు వెల్లడించింది. సంక్షేమ గురుకులాల సొసైటీ పరిధిలోని డిగ్రీ, జూనియర్ కాలేజీలు, పాఠశాలల్లో లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్ల పోస్టులకు అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు 1 : 2 నిష్పత్తితో జాబితాను ప్రకటించింది. పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులకు మెరిట్ జాబితా వెలువడే అవకాశం ఉంది. మరోవైపు నోటిఫికేషన్‌లోని కొన్ని పోస్టులకు 9, 10వ తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేయాలని బోర్డు భావిస్తోంది. డెమో తరగతులు పూర్తిచేసిన తర్వాత మాత్రమే లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. ఈ పోస్టులకు 10, 11, 12 తేదీల్లో డెమో తరగతులు పూర్తిచేయాలని బోర్డు నిర్ణయించింది.

## వైఎస్ షర్మిలకు భద్రత పెంపు



**తరంగాలు/ హైదరాబాద్ అమరావతి :** ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు ప్రభుత్వం భద్రత పెంచింది. ఇప్పటి వరకు ఆమెకున్నా వన్ ప్లస్ వన్ భద్రతను 2 ప్లస్ 2 భద్రతకు పెంచినట్లు వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. షర్మిల అభ్యర్థన మేరకు ఈ భద్రత పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. వైఎస్ షర్మిల తనకు భద్రత కల్పించడం లేదంటూ గత రెండు రోజులుగా ఆమె ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకు పడుతున్నారు. తనకు కీడు చేసేందుకే ఏపీ ప్రభుత్వం భద్రత ఇవ్వడం లేదని ఘాటుగానే విమర్శలు చేశారు. ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోకపోవడ వెనుక చెడు చేయడమే లక్ష్యంగా కనిపిస్తుందని ఆమె ఆరోపించారు. ప్రజలకు, ప్రతిపక్షాలకు రక్షణ కల్పించలేని వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యంగా వ్యవహరించడం లేదంటూ మండిపడ్డారు. తనకు 4 ప్లస్ 4 భద్రత కల్పించాలని కోరగా ఆలస్యంగానైనా స్పందించిన ప్రభుత్వం 24 గంటల్లో షర్మిలకు భద్రతను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# కొత్త ప్రభుత్వానికి సహకరిద్దాం

- విద్రోహుల నుండి రక్షించబడాలంటే కొత్త ప్రభుత్వానికి నైతిక మద్దతు అందించాలి
- ప్రాంతీయుడు ద్రోహం చేస్తే పాతర పెట్టాలన్న కాలోజి మాట బిఆర్ఎస్‌కు సూటిగా సరిపోతుంది
- ద్రోహాన్ని, ఆదిపత్యాన్ని ఏ ప్రభుత్వంలోనూ అంగీకరించే ప్రసక్తి లేదు
- ప్రజాస్వామిక విలువలను విస్మరిస్తే బిఆర్ఎస్ లాగా ఎవరి ఉనికి అయినా గల్లంతే
- సామాజిక రాజకీయ విశ్లేషకులు : వడ్డేపల్లి మల్లేశం



**డెస్క్:** ఒక కుటుంబాన్ని లేదా ఇంటిని దాడుల నుండి, అవమానాల నుండి, అనవసర ఆరోపణల నుండి రక్షించుకొని భద్రంగా ఆత్మగౌరవంతో జీవించడం ఎంత ముఖ్యమో ఒక ప్రభుత్వ హయాంలో అందులో కొత్తగా వచ్చిన ప్రభుత్వం మనుగడ సాగిస్తున్న సందర్భంగా ఆకతాయిల, విద్రోహుల, అక్రమాలకు పాల్పడిన గత ప్రభుత్వాల విమర్శలు బెదిరింపులు లేనిపోని అరాచకాల నుండి రక్షించుకోవడం కూడా అంతే ముఖ్యం. సరిగ్గా ఆ పరిస్థితి ఇవ్వాళ తెలంగాణ కొత్త ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాలుగా మనం భావించాలి. పరిపాలనను బాధ్యతగా, కర్తవ్యం గా, ప్రజల కోణంలో నిబద్ధతగా నిర్వహించే సేవగా భావించవలసిన సందర్భంలో అధికార దాహంతో ఆధిపత్యాన్ని ప్రదర్శించి అక్రమార్జనకు పాల్పడి ప్రజల ఆగ్రహానికి గురై అసంతృప్తితో గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారానికి దూరంగా నెట్టివేస్తే ఆ అక్కసు కొత్త ప్రభుత్వం పైన తీర్చుకోవడానికి చేస్తున్న పన్నాగాల నడ్డుకొని స్థిరమైన ప్రభుత్వాన్ని ఆశించి ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలని కోరుకునే ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ఉద్యమకారులు తప్పనిసరిగా కొత్త ప్రభుత్వానికి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. అయితే అంతే స్థాయిలో ప్రభుత్వం యొక్క గమనాన్ని, ఎంచుకున్న లక్ష్యాలను, ప్రజల ఆకాంక్షలకు ఇస్తున్న ప్రాధాన్యతలను, గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రజా కోణంలో తీసుకుంటున్న నిర్ణయాలను కూడా గమనించి దారి తప్పకుండా చూడవలసిన బాధ్యత కూడా మన అందరి పైన ఉంటుంది.

2014లో తెలంగాణ ఏర్పడిన సందర్భంలో ప్రజల ఆకాంక్షలు నిజం చేసుకోవాలని అతి ఉత్సాహంలో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ మద్దతు ఇవ్వడం జరిగింది. కానీ రెండవసారి 2018 డిసెంబర్లో జరిగిన ఎన్నికల సందర్భంగా ప్రజాభిప్రాయానికి భిన్నంగాజరిగిన టిఆర్ఎస్ పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు భిన్నాభిప్రాయాలతో ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత ప్రదర్శించినప్పటికీ రెండవసారి కూడా టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడాన్నీ మనం గమనించి ఉన్నాం.

ధర్నా చౌక్‌ను ఎత్తివేయడం, అఖిలపక్షాలతో ఏనాడు సమావేశం నిర్వహించకపోవడం, చట్టసభల్లో ఏకపక్షంగా వ్యవహరించడం, అధికారం తమదే శాశ్వతం అని అనేక సందర్భాల్లో చట్టసభల్లో ప్రకటించడం, ఇచ్చిన హామీలకు చేసిన వాగ్దానాలకు భిన్నంగా ప్రకృతి గుట్టల విధ్వంసం విద్యా వైద్య రంగాలను విస్మరించడం వంటి చర్యల కారణంగా టిఆర్ఎస్ క్రమంగా ప్రజలకు దూరమైనది. నాలుగేళ్ల తర్వాత 2018 ప్రాంతంలో మేధావులు ప్రజాసంఘాల నుండి ప్రభుత్వం యొక్క గమ్యాన్ని గమనాన్ని ప్రశ్నించడం ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కొన్ని వర్గాల నుండి వచ్చిన ప్రతిపాదన మేరకు నాలుగు సంవత్సరాలకు పైగా ప్రశ్నించకుండా మద్దతిచ్చి ప్రోత్సహించినప్పటికీ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి పరిపాలించడం ప్రారంభమై క్రమంగా ప్రజల ఆగ్రహానికి గురి కావలసి వచ్చింది. గత రెండు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా దేశవ్యాప్త జాతీయ పార్టీగా మార్పిడి చేసి జాతీయస్థాయిలో అధికారాన్ని కైవసం చేసుకోవడానికి పన్నిన కుట్ర తెలంగాణ ఉద్యమ అస్తిత్వాన్ని పార్టీ పేరులోనే కోల్పోయిందనే ఆగ్రహాన్ని పార్టీ చవి చూడవలసి వచ్చింది.

**అధికార మార్పిడి – టిఆర్ఎస్ ఆగడాలు – కొత్త ప్రభుత్వంపై బెదిరింపులు**

క్రమంగా ప్రజల కోణంలో బిఆర్ఎస్ పార్టీ భూ కబ్జాలు, అక్రమ దందాలకు, ప్రభుత్వ భూముల అమ్మకం వంటి స్వప్రయోజనాలకు పాల్పడి తన అస్తిత్వాన్ని కోల్పోయి అరాచక పార్టీగా మిగిలిపోయింది. ఇక తొలినాళ్లలో ఉద్యమ పార్టీ అని చెప్పుకున్నప్పటికీ అధికారానికి వచ్చిన తొలి రోజుననే టీఆర్ఎస్ ఉద్యమ పార్టీ కాదని ప్రకటించడాన్నీ బట్ట సాంప్రదాయ విధానాలనే కొనసాగిస్తుందని మనకు ఆనాడే అర్థమయిపో యింది. ప్రాజెక్టులు, నిర్మాణాలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల పేరుతో అతి తక్కువ కాలంలో నాణ్యత లేకుండా



ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అక్రమార్కులకు కట్టబెట్టి అవినీతి ప్రభుత్వంగా మిగిలిపోయిన సందర్భంగా కేవలం కాలేశ్వరం ప్రాజెక్టులోనే 70 వేల కోట్ల అవినీతి జరిగిందని ప్రధాన ఆరోపణ టిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటున్న వేళ మేధావుల ఆగ్రహం, ప్రజల అసంతృప్తి, టిఆర్ఎస్ పార్టీ ఆదిపత్యం అహంకారం అన్నింటి కారణంగా 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో ఘోర పరాజయం పాలు కావడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అనుత్పాదక రంగాలపైన భారీ ఖర్చు చేయడం పెట్టుబడిదారులు భూస్వాములకు ప్రజాధనాన్ని అప్పనంగా రైతుబంధు ఇతర రూపాల్లో కట్టబెట్టడంతో సుమారు 30 నుండి 40 వేల కోట్ల అదనపు అవినీతి జరిగినట్లు మేధావులు ప్రకటిస్తూ ఉంటే కలిసి వచ్చిన అవకాశం, కాంగ్రెస్ పార్టీలో వచ్చిన ఉత్సాహం ,మేధావుల ప్రోత్సాహం , రాష్ట్రాన్ని విద్రోహుల నుండి కాపాడుకోవాలని దృఢ సంకల్పం కారణంగా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేకపోవడంతో అధికారంలోకి రావడం సులభం అయ్యింది. ఈ నేపథ్యాన్ని సందర్భాన్ని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించడం చాలా అవసరం. తెలంగాణ రాష్ట్రం కేవలం టిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ వల్లనే వచ్చిందని అనేకసార్లు ప్రకటించుకోవడం జరిగింది కానీ కోట్లాదిమంది ప్రజల యొక్క పోరాట భాగస్వామ్యం, వేలాది ఆత్మ బలిదానాలు, లక్షలాది ఉద్యమకారుల యొక్క చొరవ కారణంగా వచ్చిందని వాస్తవాన్ని కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ విస్మరించిన కారణంగానే బుద్ధి జీవులు మేధావులు ప్రజాసంఘాలు టిఆర్ఎస్ పార్టీని పాతర పెట్టాలని, ఓడించాలని ఎన్నికల సమయంలో పిలిపివ్వడంని ప్రత్యేకంగా గమనించాలి.

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వర్గాల నుండి నైతిక మద్దతు ఎందుకు అవసరమంటే అక్రమార్కుల 10 ఏళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీయడంతో అప్పుల పాలైన విషయం మనందరికీ తెలుసు. ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చకుండా ఎన్నికల్లో గెలవడానికి ఉచి తాలను ఆయుధంగా ఎంచుకొని పరిపాలనను పూర్తిగా నిర్వీర్యం చేసిన సంగతి టిఆర్ఎస్ ప్రభుత్వ ధోరణి విచారకరం. ఆ కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్వేత పత్రాల పేరుతో టిఆర్ఎస్ పార్టీ యొక్క దమననీతిని చట్టసభల లోపల బయట



ఎండగట్టి రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితిని ప్రజల ముందు ఉంచడం జరిగింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం గట్టెక్కడానికి, ప్రజలకు సుపరిపాలన అందించడానికి, ,మిగిలిపోయిన ప్రజా ఆకాంక్షల నెరవేర్చడానికి, ప్రజాస్వామ్య బద్ధంగా పాలనను అందించడానికి, శ్వేత పత్రాలు పరస్పర పోరాటం ఆరోపణలు మాత్రమే సరిపోవు. పైగా టిఆర్ఎస్ పార్టీ ఓటమిని అంగీకరించక వైఫల్యాలను సమీక్షిస్తున్న పేరుతో కాంగ్రెస్ పార్టీ పైన బెదిరింపులకు మొరటుగా నిందలకు పాల్పడడాన్ని ఇప్పటికీ అన్ని వర్గాల వారు అడ్డుకుంటూనే ఉన్నారు. ఆరు గ్యారెంటీలను ఎప్పుడు అమలు చేస్తారని, ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, రైతుబంధు ఎందుకు వేయడం లేదని ప్రతిరోజు బదనాం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన అక్కస్ తీసుకోవడంతో పాలన సరిగా జరగకుండా ఘర్షణ వాతావరణం నెలకొంటున్నది. కొన్నిచోట్ల వేదికల పైననే మంత్రులను టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిందించడం కూడా ప్రభుత్వ గౌరవానికి ఇబ్బందికరంగా మారింది . 7 లక్షల కోట్ల అప్పుచేసి ఈ రాష్ట్రాన్ని ప్రజలను ఉద్ధరించినట్టుగా ఇంతకాలం నమ్మించిన టిఆర్ఎస్ పార్టీ శ్వేత పత్రం ద్వారా బయటపడడంతో తట్టుకోలేని పరిస్థితిలో ఎదురు దాడికి పాల్పడుతున్న సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ యొక్క విద్రోహాన్ని సమాజం యావత్తు ముక్తకంఠముతో ఖండించాలి. కాంగ్రెస్ పార్టీకి నైతిక మద్దతు ప్రకటిస్తూనే ఇచ్చిన హామీలు వాగ్దానాలను రాష్ట్రంలో మిగిలిన పనులను ప్రణాళిక బద్ధం గా కొనసాగించడానికి నైతిక మద్దతు ఇవ్వవలసిన అవసరం మనందరి పైన ఉన్నది. ప్రభుత్వాన్ని గంధర గోళానికి గురిచేసి విఫలమైంది అని ఆడిపోసుకోవడానికి ఎదురు చూస్తున్న టిఆర్ఎస్ పార్టీ యొక్క వక్రబుద్ధిని ఎండగట్టాలంటే ప్రాంతీయుడే ద్రోహం చేస్తే ప్రాంతంలోనే పాతర పెట్టాలి అన్న కాళోజి పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీని ఎగిసిపడుతున్న నాయకులకు తగిన శాస్తి చేయవలసిన అవసరం ఉన్నది .ఆ బాధ్యత ప్రజలు ప్రజాసంఘాలు, మేధావులు ప్రాధాన్యతగా తీసుకుంటే రాబోయే ఐదేళ్లలో పరిపాలన వక్రమార్గంలో కొనసాగకుండా కాపాడుకు నే అవకాశం ఉంటుంది .అందుకోసమైనా ప్రభుత్వానికి మనం మద్దతివ్వడం కనీస ధర్మం.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుడ్డిగా మద్దతు ఇవ్వడం కాదు కానీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవ లసిన అంశాలను డిమాండ్ల రూపంలో ప్రభుత్వం ముందు పెట్టడానికి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించి పాలనలో ప్రజలను భాగస్వాములను చేయగలిగినప్పుడు మాత్రమే నిజమైన ఫలితాలను చూడగలము. అయితే విద్రోహం, ఆధిప త్యం , ప్రజా ఆస్తుల విధ్వంసం, ప్రభుత్వ భూములు ఇతర ఆస్తుల అమ్మకాలు వంటి చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడిన కూడా ఊరుకునే సమస్య రాజీ పడే ప్రసక్తే ఉండదు అని చెప్పడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాస్వామిక విలువలను పరిరక్షిస్తామని, మానవ హక్కులను కాపాడుతామని, అక్రమ కేసులను ఎత్తివేస్తామని, ప్రజలు తమ హక్కుల కోసం న్యాయబద్ధంగా చేసే ఉద్యమాలను అంగీకరిస్తామని తెలియజేసిన విషయాన్ని పునాదిగా ప్రభుత్వం మరింత లోతుగా సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా కొనసాగడానికి తగిన వాతావరణం కల్పించడం మన కనీస కర్తవ్యం కూడా. తొమ్మిదిన్నర ఏళ్లలో చేయనటువంటి పనులను నెల రెండు నెలలోనే ఎందుకు చేయలేదు, హామీలను అమలు చేయడం లేదని విమర్శించి బెదిరించడం ఆ పార్టీ యొక్క చౌకబారు రాజకీయానికి ప్రతీ కగా చూడాలి. ఇంకా పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించాలని, ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల ముందు పెట్టాలని టిఆర్ఎస్ ఆశపడడం అంటే మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె కావాలని ఆశించినట్లుగానే భావించ వలసి ఉంటుంది. బాధ్యతలు నిర్వహించకుండా హక్కులు సాధిం చలేనట్లే ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమై నిర్జీవమైనటు వంటి బిఆర్ఎస్ పార్టీ బెదిరింపులు విమర్శల ద్వారా ప్రభుత్వాన్ని భయపెట్టాలని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లను సాధించాలని ఊహించుకోవడం అత్యాశే అవుతుంది. ప్రజలు ఏ పార్టీ యొక్క విధానాలు ఏమిటో ఇప్పటికే అర్థం చేసుకున్నారు. మాయ మాటలతో అసమానతలను అంతరాలను మరింత పెంచి పోషించే విధంగా భూస్వాములు పెట్టుబడిదారులకు జేబులు నింపి రాజ్యాంగాన్ని ఖూనీ చేసి కుటుంబ పార్టీగా ముద్రపడి అక్రమ సంపాదనలో అనేక అవినీతి కేసులలో ఇరుక్కున్న విషయాన్ని మనం గమనించవచ్చు. రాబోయే కాలంలో గత ప్రభుత్వ అవినీతిపైన అంచలవారీగా విచారణ జరిపించడానికి ప్రస్తుత ప్రభుత్వం మీద ప్రజలు ప్రజాస్వామ్యవాదులు చేస్తున్న డిమాండ్ టిఆర్ఎస్ పార్టీ యొక్క వైఫల్యాలకు నిదర్శనం.అందుకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది ఆ స్పృహ లేకుండా వేరే దారి లేని పరిస్థితిలో ప్రభుత్వం పైన దాడికి పూనుకోవడం సంస్కార రాహిత్యమే కాదు చట్టబద్ధంగాను కేసుల్లో ఇరుక్కునే అవకాశం జైలుకు పోయే ప్రమాదం గత వైఫల్యాలకు బాధ్యత వహించి కటకటాల్లో ఊచలు లెక్కబెట్టవలసిన సందర్భం రావచ్చునని బిజెపి కాంగ్రెస్ ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న హెచ్చరికలను గమనించి ఇకనైనా ప్రజాస్వామ్యబద్ధంగా మసులుకోవడం అవసరం. చట్టం తన పని తాను చేసుకోపోతుంది, నేరం రుజువైతే శిక్ష పడుతుంది , అక్రమ సంపాదనను తిరిగి ప్రభుత్వ ఖాతాకు జమ చేయడంతో పాటు లూటీని గత ప్రభుత్వ దోపిడీని పూర్తిగా విచారణ జరిపి దోషులను శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆ వైపుగా నిర్లక్ష్యం వహించి టిఆర్ఎస్ పైన సానుభూతి చూపి వెతక వైఖరి అవలంబిస్తే రాబోయే పరిణామాలకు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని అనేక రాజకీయ పార్టీలతో పాటు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమకారులు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరిన విషయాన్ని మనం గమనించవలసిన అవసరం ఉంది. అందుకే కొత్త ప్రభుత్వానికి సహకరిద్దాం, సమయం ఇద్దాం, ఆలోచనలను ప్రజా కోణంలో పంచుకుందాం.


# కేరళలో ఘోర సంఘటన




**తరంగాలు/తిరువనంతపురం:** చికిత్స పొందుతూ మరణించిన వ్యక్తి మృతదేహాన్ని తీసుకొనేందుకు అతడి కుటుంబం నిరాకరించింది. అయితే అతడి మృతదేహాన్ని తనకు అప్పగించాలని కోరుతూ స్వలింగ భాగస్వామి కోర్టును ఆశ్రయించాడు. కేరళలోని కోచిలో ఈ సంఘటన జరిగింది. పురుషులైన జెబిన్, మను స్వలింగ వివాహం చేసుకున్నారు. వారిద్దరూ కలిసి ఒక ఇంట్లో జీవిస్తున్నారు. ఫిబ్రవరి 2న మను ఇంటి టెర్రస్ పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల తర్వాత మరణించాడు. కాగా, మను మృతదేహాన్ని



తీసుకునేందుకు, ఆసుపత్రి వైద్య ఖర్చులు భరించేందుకు అతడి కుటుంబం నిరాకరించింది. అయితే మను మృతదేహాన్ని జీవిత భాగస్వామి జెబిన్‌కు అప్పగించేందుకు చట్టపరమైన నిబంధనలు లేవు. దీంతో అతడి మృతదేహం రెండు రోజులుగా ప్రైవేటు ఆసుపత్రిలోని మార్చురీలో ఉంది. మరోవైపు జెబిన్ కేరళ హైకోర్టును ఆశ్రయించాడు. తన భాగస్వామి మను మృతదేహాన్ని అప్పగించాలని కోరాడు. కేరళ తొలి లింగమార్పిడి న్యాయవాది పద్మా లక్ష్మి ఆయన తరుపు వాదించింది. స్పందించిన హైకోర్టు ఆ ప్రైవేట్ ఆసుపత్రికి నోటీస్ పంపింది. ఎవరూ తీసుకోని మృతదేహాల కోసం ప్రభుత్వం అనుసరించే విధానాల గురించి వివరణ కోరింది. అలాగే కుటుంబ సభ్యులు తమ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. కాగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్త సంబంధీకులు లేదా వారసులు మృతదేహాన్ని తీసుకోని పక్షంలో వైద్య పరిశోధనల కోసం ప్రభుత్వ వైద్య కాలేజీలకు అప్పగిస్తారు.



# కుక్కల దాడిలో వృద్ధురాలి దుర్మరణం

**తరంగాలు/కామారెడ్డి :** వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. ఈ విషాదకర సంఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముస్తాబాద్ రామవ్వ (75) బుధవారం రాత్రి తన ఇంటి ముందు కూర్చుని ఉంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. అయితే ఒక్కసారిగా ఆమెపైకి దూసుకొచ్చిన వీధికుక్కల గుంపు దాడి చేసింది. గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. తీవ్రంగా గాయపడిన రామవ్వను తొలుత కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా పరిస్థితి విషమించి ఆమె మార్గమధ్యలోనే మృతి చెందారు.

# హడలెత్తిస్తోన్న మంకీ వైరస్

– మొదటి పేజి తరువాయి

కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే ఈ జ్వరంతో గత నెలలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రెండు మరణాల తరువాత ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ వైరస్‌ను ఎదుర్కోవడానికి ముందస్తు సన్నాహాలు చేస్తోంది. ఎందుకంటే ఈ వ్యాధికి ఇప్పటి వరకు నిర్దిష్ట చికిత్స అంటూ ఏదీ లేదు. దేశంలోని పలు రాష్ట్రాల్లో మంకీ ఫీవర్ కేసులు పెరుగుతున్నాయని ఢిల్లీ సీనియర్ వైద్యుడు డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. కీటకాలు కోతులను కుట్టి.. మళ్లీ వచ్చి మనిషిని కుడితే మంకీ ఫీవర్ వస్తుంది. ఈగల ద్వారా ఈ వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. అయితే ఇప్పటి వరకు ఈ జ్వరానికి మందు లేదా వ్యాక్సిన్ తయారు చేయలేదు. వ్యాధి లక్షణాల ఆధారంగా మాత్రమే రోగికి చికిత్స అందిస్తారు. మంకీ ఫీవర్ వైరస్, బ్యాక్టీరియా రెండింటి వల్ల వస్తుందని వైద్యులు చెబుతున్నారు. టీకాలు తయారు చేయని అనేక రకాల వైరస్ వ్యాధులు ఉన్నాయి. అయితే ఈ వైరస్ వ్యాధి కేసులు కూడా తక్కువ.

**మంకీ ఫీవర్ లక్షణాలు**

ఈ వైరస్ వల్ల వచ్చే జ్వరం గురించి మాట్లాడినట్లయితే, అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, బలహీనత, వాంతులు , విరేచనాలు, చిగుళ్ళలో రక్తస్రావం వంటి వాటితో ఇబ్బంది పడతారు. ఈ లక్షణాలు కనిపిస్తే తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంది. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చు.



# మాదిగ జాతి మహోద్యమ కెరటం మందకృష్ణ

**గల్లి నుండి ఢిల్లీ వరకు**

**అసెంబ్లీ నుంచి పార్లమెంట్ వరకు**

**సర్పంచుల నుండి ఎంపీల వరకు**

**మంత్రుల నుంచి ప్రధానమంత్రి వరకు**

**జిల్లా కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు**

**లాయర్ల నుండి అత్యున్నత జడ్జిల వరకు**

**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో:** మాదిగ, మాదిగ ఉపకులాల ఆకాంక్ష, ఎస్సీ, ఎబిసిడి వర్గీకరణ ఉద్యమమును, పరిచయం చేసి, సామాజిక న్యాయ ఫలితాలు తెచ్చి విజయం సాధించబోతున్న మాదిగల, మహాజన సూర్యుడు, మాదిగ జాతి మహోద్యమ కెరటం మందకృష్ణ మాదిగ. సామాజిక మాదిగ దండోరా దండాలు. ఈ తెలుగు నేల మీద సామాజిక ఉద్యమాల పితామహుడు కుల సంఘాల ఆవిర్భావ మహోన్నతుడు నిర్విరామముగా మాదిగ జాతి గెలుపే నా గెలుపని నిరంతరం ఆరాటపాడి ఆలోచించే పోరాటాలు నడిపే నాయకుడే, మందకృష్ణ మాదిగ అన్నా, ఈ మందకృష్ణుడికి మాదిగ సుమాంజలులు .ఎన్ని ఆటంకాలు, అవరోధాలు, అవమానాలు, ఆకలి, బాధలు, ఎదురు దెబ్బలు, జైలు పాలు, లాటి దెబ్బలు నిందలు, వెన్నుపోటులు, వేరుకుంపటులు, పెట్టిన పట్టువదలని విక్రమార్కుడిలా జనకక వనకక జగతి మెచ్చిన జననేతగా సామాజిక న్యాయ ఫలితాలు తీయబోతున్న మహాజన మాదిగల సూర్యుడు మందకృష్ణుడు. ఒకప్పుడు, మాదిగలమని కులం పేరు చెప్పుకోవాలంటే, భయపడే మేము, ఈరోజు ఆ కుల ప్రస్తావనే, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం, అయినటువంటి సుప్రీంకోర్టులో, మాదిగ, మాదిగ ఉప కులాలకు,సామాజిక న్యాయం జరగాలని డిమాండ్ విజయం సాధించబోతున్న, మహోన్నతమైన నేత, మాదిగల మంది మంద బలమున్న, మందకృష్ణ అన్నకు,మాదిగ అభివందనలు. ఈ దేశమే గర్వించబోతున్న, మందకృష్ణ మాదిగ పోరాటాలు, చరిత్ర సృష్టించబోతున్నాయి, చెప్పులు కుట్టే చేతులతో చరిత్ర రాయబోతున్నాయి, ఇది మాటలు కాదు, చేతల్లో చూపెట్టబోతున్నాయి, భారతదేశ నలుమూలల నుండి, మాదిగలకు, మాదిగ ఉప కులాలకు,స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఒక భాగం అయితే, 2024 నుండి మరో భాగం ఇది మందకృష్ణ మాదిగ మహాజనోద్యమ విజయ సంవత్సరం గా మారబోతుంది. ఎస్సీ, ఎబిసిడి, వర్గీకరణ సాధించబోతుంది, మాదిగ, మాదిగ ఉపకులాల విజయం తథ్యం.

# ఆపదలో ఆదుకుందాం.. మానవత్వం చాటుకుందాం...


- **మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్..**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** రంగసాయిపేట, నాయుడు పెట్రోల్ పంపు వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖిలా వరంగల్ మధ్యకోటకు చెందిన శ్రీకాంత్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఎదురుగా పరిగెత్తుకుంటూ వస్తున్న మతిస్థిమితం లేని వ్యక్తిని తప్పించబోయి ద్విచక్ర వాహనం నుండి కిందపడడం తో ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ కుటుంబ సభ్యులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో హుటాహుటిన ములుగు రోడ్డులో గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయపడిన శ్రీకాంత్ కి శస్త్ర చికిత్స నిమిత్తం సుమారు 6 నుంచి 7 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో తమకు ఆర్థిక సహాయం అందించాలని క్షతగాత్రుడి సోదరుడు రాజేందర్ బంధుమిత్రులను ఆర్థిక సహాయం చేయాలని కోరాడు. అదేవిధంగా మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులను సంప్రదించ గా వారు వెంటనే స్పందించి ఆసుపత్రి కి వెళ్లి పరమార్శించి 10వేల రూపాయ లు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు వారు మనకు తెలిసినవారు అయినా కాకపోయినా ఆపదలో ఉన్న వారిని ఆదుకొని మాన వత్వం చాటుకోవాలని కోరారు. దానికో సం క్షతగాత్రుడి తమ్ముడు గూగుల్ పే లేదా ఫోన్ పే నెంబర్ (8179271380)కు ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహాయం చేసినట్లు అయితే ఆ కుటుంబానికి చేయూతనిచ్చినవారు అవుతారని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజేందర్, వారి కుటుంబ సభ్యులు మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ , తక్కళ్ళపల్లి వేణుగోపాల్,గడ్డం రాకేష్ , బలబక్తుల దిలీప్, సిలివేరి ప్రవీణ్, ముక్కా అభిలాష్ , బంటి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాఘా అమావాస్య స్నానాలు





**తరంగాలు/ కామారెడ్డి:** ప్రతి ఏట మాఘా అమావాస్య స్నానాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ప్రధాన అర్చకులు ప్రభుస్వామి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామ శివారులో దట్టమైన అడవిలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ స్వయం భు బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద మాఘా అమావాస్య స్నానాలు ప్రతి ఏట ఆచరించడం ఇక్కడి భక్తుల నమ్మకం కామారెడ్డి నుంచి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఆర్టీసీ అధికారులు ఉంచుతారు. తెల్లవారుజామున వివిధ మార్గాల గుండ స్వయం భూ బుగ్గ రామలింగేశ్వ ర ఆలయానికి భక్తులు చేరుకోని స్నానాల ఘాట్ వద్ద స్తానాలు ఆచరించి అభిశేఖ పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ భగవంతు ని కృప పొందుతారని అన్నారు. భక్తుల సౌకర్యార్థం కోసం ప్రత్యేకంగా షవర్ లు మహిళల కోసం ప్రత్యేక వసతులు కల్పించారని చెప్పారు. అక్కడి ధర్మకర్తల మండలి సభ్యులు , ప్రధాన అర్చకులు ప్రభూ స్వామి మాట్లాడుతూ, ప్రతి ఏటలాగే ఈఏట మాఘా అమావాస్య పుణ్య స్నానాల కొరకు భక్తులకు అన్ని రకాల వసతులను కల్పించామని అన్నారు. ఇక్కడ పుణ్య స్నానాలు ఆచారించిన వారికి వివిధ రకాల జబ్బులు నయం అవుతా యని అన్నారు. భగవంతుడు కోరిన వారికి కోరికలు తీర్చే , కొంగు బంగారంగా విరసిల్లుతూ దినదినం ఆలయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం భూ బుగ్గ రామాలింగేశ్వర ఆలయం దిన దినం భక్తుల సహకారం , సేవలో భాగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి సోమవారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ భక్త బృందాలు, గ్రామ మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కామిల్ల నరేందర్ , గ్రామ అభివృద్ధి. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రంపై బిజెపి కేంద్ర ప్రభుత్వ దాడులను ఖండించండి

- **సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య**



**తరంగాలు / ఖానాపురం:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని చలాయిస్తూ గవర్నర్ల పేరుతో రాష్ట్రాలపై దాడులు దౌర్జన్యాలకు రాష్ట్రాలు రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్నటువంటి నిర్ణయాలను గవర్నర్ల ద్వారా వ్యతిరేకించుకుంటూ తనకు గిట్టని అటువంటి రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను పాల్పడుతుందని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు ఈరోజు కానాపురం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అశోక్ నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కేరళ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ ప్రజా సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని కేరళలోని వామపక్ష ప్రభుత్వం నిలదీస్తుంటే ఆ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీచమైన కుటిల ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు కేరళ రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ బిజెపి మూకలు సిపిఎం పార్టీ నాయకుల పై అనేక దాడులు దౌర్జన్యాలు చేస్తూ చాలామంది కార్యకర్తలను హత్య చేశారని ఆ రాష్ట్రంలో మతోన్మాదం పేరుతో గొడవలు సృష్టించే ప్రయత్నాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రశ్నించే వాళ్ళ గొంతులను నొక్కే విధంగా ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఈ దేశ సంపాదన ప్రైవేటు గుత్త సంస్థల చేతుల్లో ఈ దేశాన్ని తాకట్టు పెట్టిందని అలాంటి నిర్ణయాలను వ్యతిరేకించేవారు ఈ దేశంలో ఉండకూడదని ఒక కుటిల ప్రయత్నాలు బిజెపి ప్రారంభించిందని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతాన్ని మత విద్దేశాన్ని రెచ్చగొట్టడం కోసం దేశ ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి ప్రజల మధ్య ప్రజలకే గొడవలు సృష్టించే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా నిలబడే శక్తులు ఉండకూడదనే ప్రయత్నాన్ని బిజెపి గట్టిగా అమలు చేస్తుందని అందులో భాగంగానే దేశంలోని కొన్ని రాష్ట్రాలను టార్గెట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన దాడులను ఆ రాష్ట్రాలపై కొనసాగిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రాల హక్కులను హరించే విధంగా దేశంలోని అన్ని పనుల విధానాన్ని జీఎస్టీ రూపంలో చట్టాన్ని తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వ ఖజానాను నింపుకొని ఆ డబ్బులను బడా పారిశ్రామికవేత్తల ఆస్తులను పెంచడం కోసం వారి అప్పులను లక్షల కోట్ల రూపాయలను మాకు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళ రాష్ట్రమే కాక తమిళనాడు ఢిల్లీ కర్ణాటక తెలంగాణ ఇలాంటి రాష్ట్రాలపై కూడా గవర్నర్లతో దాడులు చేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు గవర్నర్ల వ్యవస్థ పెద్ద అడ్డంకిగా మారిపోయిందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశంలోని ప్రజానీకం బిజెపి పది సంవత్సరాల్లో చేస్తున్న అరాచకం మాతత్వ విధానాలతో ప్రజల మధ్య చీలికలు పెడుతున్న ఈ ప్రభుత్వానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజాల సాయిలు గ్రామ కార్యదర్శి గాదరి మల్లయ్య సహకార దర్శి ముంజాల రమేష్ కార్యదర్శి బసనబోయిన సోమయ్య కొత్తపల్లి రాజేందర్ గంప సాంబయ్య వీరయ్య లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మికుడికి మోకుదెబ్బ రమేష్‌గౌడ్ పరామర్శ



**తరంగాలు/పరకాల:** మండలంలోని నాగారం గ్రామంలో ఆముదాల పల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడటం జరిగింది. దీంతో వెంకటేశ్వర్లు కు ముఖం, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వెంకటేశ్వర్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ మోకుదెబ్బ నాయకులతో కలిసి వెంకటేశ్వర్లు గౌడ్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాదాలు నివారించడానికి సేఫ్టీ మోకులు ఇస్తామన్న ప్రభుత్వం వాగ్దానం చేసి పంపిణీ చేయలేదన్నారు. ఎక్స్ గ్రేషియా ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణా ప్రభుత్వం 10 లక్షలు చెల్లించాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్ని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లా కు పాపన్న పేరు పెట్టేందుకు వెంటనే జీఓ జారీ చేయాలనీ, గాయపడిన వెంకటేశ్వర్లు కు ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీరామ్ గౌడ్, అమదాలపల్లి రాజేష్ గౌడ్, ఆముదాల పల్లి హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

- సుబేదార్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ...
- సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు,ఎల్కుర్తి ఆనంద్ మోహన్



**తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని దూషించిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్కుర్తి ఆనంద్ మోహన్ ఆధ్వర్యంలో సుబేదార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో ఇదే నెల ఐదవ తారీకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రిని తీవ్ర పదజాలంతో దూషిస్తూ చెప్పులు పైకెత్తి చెప్పుతో కొడతా అంటూ బహిరంగంగా అనడం తో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వార్తలు వెలువ డ్డాయి. ప్రజలు ఎన్నుకున్నటువంటి ముఖ్యమంత్రిని దూషించడం పబ్లిక్‌గా దూషించినందున ముఖ్యమంత్రి ఇమేజ్‌ను దెబ్బతీయడం, పబ్లిక్ గా దాడి చేసే విధంగా మాట్లాడడం, ముఖ్యమంత్రిని బెదిరించే విధంగా మాట్లాడడం మొదలగు క్రిమినల్ చర్యలకు పాల్పడినందున ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిని దూషించడం అంటే ప్రజల్ని అవమానించే విధంగా ప్రవర్తించిన బాల్క సుమన్ పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని న్యాయవాదులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ మహమ్మద్ సుకుర్ ,బాల్క సుమన్ పై కేస్ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సామంతల శ్రీనివాస్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తీగల జీవన్ గౌడ్ , పోతురాజు రవి ,సిహెచ్ రవికుమార్ ,గన్ను హరిహర కుమార్ ,పిల్లి కార్తీక్ , సాయిని నరేందర్, చింతా నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- సిపిఎం మండల కార్యదర్శి కాడ బోయిన లింగయ్య



**తరంగాలు ప్రతినిధి:వరంగల్:** కేరళ సిపిఎం వామపక్షాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకొని,ఆ రాష్ట్రానికి అన్ని రకాల సహకారం కేంద్ర ప్రభుత్వం అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. కేరళ వామపక్ష ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఐనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అయినవోలు మండల కార్యదర్శి కాడ బోయిన లింగయ్య మాట్లాడుతూ కేరళ ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి కక్షపూరిత, అణచివేత ధోరణి కొనసాగిస్తుందని విపక్ష రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్రం విద్వేషపూరిత వైఖరిని అనుసరించడం సరికాదని అన్నారు. దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తున్న రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన విషయంలో అధిక జోక్యం చేసుకొని గవర్నర్లను ప్రోత్సహిస్తూ రాష్ట్ర హక్కులను కాలరాస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకుని రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం ఇవ్వవలసిన అన్ని రకాల నిధులను విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డబ్బేట రామ్ కుమార్, పోచమ్మ, సృజన ,రాజమణి ,కొమురయ్య, బొమ్మ కంటి యాకయ్య, పద్మ, మల్లయ్య, బుచ్చమ్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

- ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే మా లక్ష్యం..
- నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండాలనే రాజకీయాల్లోకి...
- ఏ సమస్య వచ్చిన మా ఇంటి తలుపులు ఎప్పుడు తెరుచుకునే ఉంటుంది ...
- మీ అందర్నీ కాపాడుకునే బాధ్యత నాది...
- పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి...





**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, నియోజకవర్గ ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే మా లక్ష్యం అని ఏ సమస్య వచ్చిన మా ఇంటి తలుపులు ఎప్పుడు తెరుచుకునే ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై స్థానిక నాయకులతో చర్చించారు. సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరు తప్పు చేసిన క్షమించేది లేదు. నియోజకవర్గంలో అన్ని గ్రామలని ఆదర్శ గ్రామలుగా తీర్చిదిద్దలనేదే మా లక్ష్యం అని అన్నారు.నియోజకవర్గానికి స్వాతంత్రం తెచ్చిన ఓటరు దేవుళ్ళు మీరు, మీ అందర్నీ కాపాడుకునే బాధ్యత నాది అన్నారు. రాక్షస ప్రభుత్వం నుండి విముక్తి కలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతికి మా దగ్గర చోటు లేదు, గతంలో తప్పులు చేస్తే ఒప్పుకొని సరిదిద్దుకోండి, లేదంటే ఎవరిని వదిలి పెట్టే ప్రసెక్తే లేదు, పేద ప్రజలను మోసం చేస్తే సహించను. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలి.అన్యాయాలకు తావులేకుండా పాలన కొనసాగలి.మీ అందరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వివిధ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

భూకబ్జాకోరులు ఎక్కడ ఉన్నా తీసుకొచ్చి కూర్చోబెడుతా, బిఆర్ఎస్ ప్రభుత్వం లో భూదందాలు ఎక్కువగా జరిగాయి.ఒక్కొక్కటిగా వెలికితీస్తాం, తప్పు చేశారు అని తెలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అన్నారు . నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండాలని రాజకీయాల్లోకి వచ్చామని,


# "యాత్ర 2"మూవీ చూసిన రెడ్డి సంక్షేమ సంఘం



**పినపాక/తరంగాలు:** మణుగూరులోని శ్రీ సత్య భాస్కర థియేటర్లో రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు వారి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం ప్రతినిధులు తమ నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కించిన "యాత్ర2"సినిమాని తిలకించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,ఆలెటి అశోక్ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర బిఎస్ఎన్ఎల్, గాయం అవినాష్ రెడ్డి, మేరెడ్డి సురేందర్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి, కోమురెల్లి నర్సిరెడ్డి, తాతిరెడ్డి కొండారెడ్డి , దేవి రెడ్డి ఆదిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి,బంకు శ్రీనివాసరెడ్డి, తమటం గురు బ్రహ్మ రెడ్డి, పింగళి మాధవరెడ్డి, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశసేవలో భాగస్వాములు కావాలి

- దేశసేవ దైవసేవతో సమానం
- ఎన్.బి సాబ్ గా పదవీ విరమణ పొందిన రాజారెడ్డికి ఘన స్వాగతం..
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



**తరంగాలు/నర్సంపేట:**సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశసేవలో భాగస్వాములు కావాలని ..దేశసేవ దైవసేవతో సమానమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. గురువారం నర్సంపేట పట్టణంలో ఎదల్లపల్లి గ్రామానికి చెందిన చలమల్ల రాజారెడ్డి ఆర్మీలో 21 సంవత్సరాలుగా దేశ సేవకై విధులు నిర్వహించి ఎన్ బి సాబ్ గా పదవీ విరమణ పొందాడు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలో రిటైర్డ్ ఆర్మీ రాజారెడ్డికి నర్సంపేట పట్టణ యువత, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శాలువాతో సన్మానించి, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ నేటి యువత దేశ రక్షణకు సేవలు అందించడంలో పోటీపడాలని అన్నారు. దేశస్ఫూర్తిని విస్మరించి తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాలే యువతకు ధ్యేయం కాకూడదని, ఆర్మీలో సేవలు అందిస్తున్న మన జవాన్లకు సెల్యూట్ వారి స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశ రక్షణలో వారి సేవలకు విలువ కట్టలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, నాంపల్లి వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, బాలు, కోమండ్ల వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి పరిశీలన



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి గురువారం జూబ్లీపురా లోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయం నిర్మాణం ఎంతమేర ఉన్నది, భవనం పటిష్టతను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పై అంతస్థులో నిర్వహించబడుచున్న లైబ్రరీని పరిశీలించి, ఎంత మంది లైబ్రరీకి వస్తున్నది, స్టడీ మెటీరియల్ ఇస్తున్నది, సౌకర్యాల గురించి అడిగారు. వచ్చే పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నట్లు నిరుద్యోగ యువత తెలిపారు. లైబ్రరీకి వచ్చే వారికి కావాల్సిన సదుపాయాల గురించి ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా డిపిఆర్వో ను ఆదేశించారు.కార్యాలయం ఆవరణలో గల యువజన సంక్షేమ అధికారి కార్యాలయ పాత భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అదనపు పౌరసంబంధాల అధికారి వి.శ్రీనివాసరావు,ఎస్డీపివో నీలోహన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య



**తరంగాలు/కామారెడ్డి:** అనుమానాస్పదంగా విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామారెడ్డి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రామారెడ్డి గ్రామానికి చెందిన కోదండ%శీ% భారతి (15 ) తండ్రి సాంబయ్య గోసంగి రామారెడ్డిలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల తొమ్మిదవ తరగతి చదువుతుంది.బాలిక తండ్రి సాంబయ్యకు ముగ్గురు భార్యలు ఉన్నారు. గురువారం ఉదయం 8 గంటలకు అతని భార్యతో కలిసి కూలి పనికి వెళ్తూ తన మొదటి భార్య కూతురైన భారతిని స్కూలుకు వెళ్ళమని చెప్పి ఇంటి నుండి ఉప్పల్వాయి గ్రామానికి కూలి పని కోసం వెళ్ళిపోయారు. అక్కడ పని ముగించుకొని తిరిగి మధ్యాహ్నం సుమారు 1: 30 నిమిషాలకు ఇంటికి రాగా, ఇంటి తలుపులు లోపలి నుండి గొల్లం పెట్టి ఉన్నాయి. గమనించిన బాలిక తండ్రి కిటికీ నుండి చూడగా తన కూతురు భారతి ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది. వెంటనే సాంబయ్య భార్యలు సాయవ్వ, బుజ్జవ్వ ఇద్దరూ కలిసి తలపు పగలగొట్టి లోనికి వెళ్లి చూడగా, తన కూతురు ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కు తాడుతో ఊరి వేసుకొని చనిపోయిఉంది. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

# ప్రజాపాలన మహాలక్ష్మి పథకం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన


- పరిశీలించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ బిపి గౌతమ్



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో:** ఖమ్మం ప్రజాపాలన మహాలక్ష్మి పథకం దరఖాస్తుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో తణిఖీ చేశారు. గురువారం చింతకాని మండలం వందనం, రఘునాధపాలెం మండలం వివిపాలెం గ్రామాలలో సర్వే ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే ప్రక్రియలో చేర్చిన అంశాలను పారదర్శకంగా పాటించాలని, మహాలక్ష్మి పథకం క్రింద రూ.500 లకు అందించే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్‌గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, పారదర్శకంగా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. చింతకాని ఎంపిడిఓ శ్రీనివాసరావు, రఘునాధపాలెం ఎంపిడిఓ రామకృష్ణ, సర్వే నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
శుక్రవారం, 09-02-2024

# తెలంగాణ ఖమ్మం ఉద్యమకారులు మంత్రి పొంగులేటికి వినతి పత్రం



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** తెలంగాణ ఉద్యమం ప్రపంచ చరిత్రలో ఒక శిలా శాసనం. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి బిడ్డా ఈ నేల తల్లి చనుబాల రుణం తీర్చుకునేందుకు నెత్తులు పగిలినా, నెత్తురు ఓడినా, తను ఓడకూడదు అనుకున్నారు. తమ ప్రాణాలను పూచిక పుల్లతో సమానంగా భావించి తన జీవితాన్ని, కుటుంబాల్ని, భవిష్యత్తు ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిర్లు ఊదిన త్యాగధనులు ఉన్న గడ్డ ఇది. ఈ పోరాటంలో ఎందరో వీరులు నేలకు ఒరిగారు. ఈ ఉద్యమకారులు ఆశించింది తెలంగాణ బానిస సంకెళ్లు తెగి, స్వరాష్ట్ర సాధన సాధించడమనే ఒకే ఒక్క ఆకాంక్షతో ప్రాణాలను సమిధలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తాము కోరుకున్న ఆశయాలు సిద్ధిస్తాయనే లక్ష్యంతో ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి భవిష్యత్ తరాల కోసం నెత్తుటి దీపాలై వెలుగులు పంచారు. కానీ నయా నియంతల, కుట్రరాజకీయాల్లో, ఉద్యమ ముసుగులో దాగిన రాజ్యాధికార కాంక్షకుల దోపిడిలో వీరి ఉద్యమ త్యాగాలు కనమరుగు అయ్యాయి. ఈ కొత్త వెలుగుల నీడలో పోరాట యోధుల ఊసు మరుగయ్యింది. దశాబ్ధకాలం తరువాత తెలంగాణకు కొత్త వెలుగు వచ్చిందన్న ఆశ చిగురించింది. ప్రజలు కోరుకున్న తెలంగాణ సిద్ధించింది అన్న సంబరాలు తెలంగాణ ప్రజల గుండె చప్పుడై నినదిస్తున్నాయి. అదే క్రమంలో కొత్త ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు విషయంలో పెట్టిన నిబంధన పంటి కింద రాయిలా పరిణమించింది. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డలు తమ చదువులు మానుకొని, ఉద్యోగాల ప్రయత్నాలు వదులుకొని, కంచెలు దాటి, బుల్లెట్లకు ఎదురు నిలబడి, పోరాడిన సందర్భం ప్రతి తెలంగాణ బిడ్డ మరవని జ్ఞాపకం. ఒక తెలంగాణ బిడ్డను మరో తెలంగాణ పోలీసు చేయి చేసుకోలేక తుపాకీతో కాల్చుకున్న అరుదైన ఉద్యమ చరిత్ర తెలంగాణది. ఇక్కడ కానిస్టేబుల్ క్రిష్ణయ్య పై ఏ ఎఫ్ ఐ ఆర్ లేదని ఉద్యమకారుడు కాదని అందామా.. అమరుడు అసలే కాదని ముద్ర వేద్దామా..? తెలంగాణ ఉద్యమాన్ని కళ్లారా చూసి చలించి తన ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినిది త్యాగం కాదందామా ? ఆమె ఉద్యమంలో భాగం కాదని నిరూపిద్దామా. గౌరవనీయులైన పెద్దలకు మేము ఈ లేఖ ద్వారా తమకు ఒక ప్రధాన విషయాన్ని విన్నవించే ప్రయత్నం చేయదలిచాము. "తెలంగాణ ఉద్యమ కారుడు అంటే కచ్చితంగా కేసు నమోదై ఉండాలని, ఆరు హామీల్లో తెలంగాణ ఉద్యమ కారుడికి ఇచ్చే పథకాల విషయంలో కచ్చితంగా ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ నమోదు చేయాలన్న నిబంధన ఉద్యమకారులను గుర్తించడంలో నిష్పాక్షికత కొరవడే అవకాశం ఉంది" అనే వాదన తెలంగాణ ఉద్యమ కారుల నుంచి వినిపిస్తోంది. గౌరవనీయులైన పెద్దలకు ఈ విషయంలో తెలంగాణ ఉద్యమకారుల పక్షాన ము విన్నవించే అంశం ఏమిటంటే... ఒక రాస్తారోకో లేదా ధర్నా జరిగే సందర్భంలో ఆయా ఉద్యమంలో లేదా, ఆయా పోరాటంలో ప్రధాన భూమిక పోషించే వారిని మాత్రమే అరెస్టు చేసి, కేసులు నమోదు చేస్తారే తప్ప ఉద్యమంలో పాల్గొన్న వారి అందరి పైనా కేసులు నమోదు చేయడం జరగదనేది పెద్దలకు తెలియంది కాదు. అదే క్రమంలో కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో ఖమ్మంలో సుమారు వందల మంది ఉద్యమకారులు రోడ్ల పై బైఠాయించారు, నిరసన తెలిపారు. అందులో కేవలం ఉ ద్యమకారులకు నాయకత్వం వహించే వారి పైనే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. అరెస్టుల తరువాత ఆందోళన చేసిన వారిని ఉద్యమకారులు కాదని అనలేం. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ పిలుపుకు, ప్రొఫెసర్ కోదండరాం సార్ పిలుపుకు స్పందించి లక్షలాది మంది ఉద్యమకారులు సాగరహారం, మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేశారు. వీళ్లందరూ లాఠీలను తట్టుకొని, కంచెలను దాటి లక్ష్యాన్నీ చేరాలన్న దీక్షతో వచ్చారు. ఈ మిలియన్ మార్చ్ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల పై ఎందరి పై ఎఫ్ ఐ ఆమ్లు ఆయ్యాయో ప్రభుత్వం చెప్పగలదా ? అయితే ఒక్కరోజో లేదా రెండు రోజులో తెలంగాణ నినాదం కోసం జై కొట్టిన వారి గురించి మేము ప్రస్తావించదలుచుకోలేదు. అలా చెబితే వలస వాదకులకు వత్తాసు పలికిన రాజకీయ శక్తులను మినహాయించి, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ జై తెలంగాణ అని నిందించిన వాళ్లే. వాళ్లంతా ఉద్యమ కారులు అని గుర్తింలేం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తిండీ నీళు మాని, ప్రధాన ఉద్యమ కారులకు వెన్నుదన్నుగా నిలిచి, వాళ్ల వెంట నడిచి నిలిచిన వాళ్లను మరవకూడదు. వాళ్లు లేని ఉద్యమం లేదు. వాళ్లను కాదని ప్రధాన ఉద్యమ కారులు పొందే ప్రయోజనాలు నిష్ప్రయోజనం. అందుకే తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తరపున మేము ఒక ప్రతిపాదన చేసి తమ దృష్టికి తీసుకొస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించిన వారి వివరాలు ఆయా జిల్లాల్లో ఉ ద్యమ నేతలుగా ముందు నడిచిన వారి వద్ద ఉంటాయి. అంతే కాకుండా ఆయా ఉద్యమాల్లో పాల్గొన్న ఫోటోలు, వీడియోలు ప్రాతిపదికగా కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల మెనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమ కారులను గుర్తిస్తామనే హామీ ఉద్యమకారులందరినీ కొత్త ప్రభుత్వ ఏర్పాటు వైపు నడిచేలే చేసింది. అదే క్రమంలో ప్రభుత్వం ఏర్పాడ్డాక ఉద్యమకారులుగా గుర్తింపు పొందాలంటే ఎఫ్.ఐ. ఆర్ నమోదై ఉ ఒడాలనే నిబంధన ఆలోచింపచేసేదే కాక ఆచరణీయమైనది కాదని ఉద్యమ కారులు సర్వత్రా చర్చించుకుంటున్న విషయం. కాబట్టి ఉద్యమ కారులను గుర్తించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన వారి అధ్యక్షతన కమిటీలు వేయించి, ఆధారాలను పరిశీలించి, నిజమైన ఉ 101ధ్యమా కార్డులకు గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక తమకు విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, కోయ వెంకటరమణ తీగల రాము, తోట వెంకటనారాయ ణ అశోక్ సింగ్, గుంటుపల్లి వీరబాబు రామాంజనేయులు, వడ్డే బోయిన వెంకటేశ్వర్లు, వడ్డెల్ల రాజేష్, తుడుం వీరబాబు, గడ్డం ఎల్లయ్య, కుర్రి ముత్తయ్య, కృష్ణమూర్తి, పి. లింగయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణకు సిద్ధమైన సీటీసీ

- **సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించి పోలీస్ కమిషనర్**



**తరంగాలు/ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** త్వరలో ప్రారంభం కానున్న స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రం పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా వుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల కు శిక్షణ నిచ్చేందుకు సిద్ధంగా వున్న సిటీ శిక్షణ కేంద్రాన్ని గురువారం పోలీస్ కమిషనర్ సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ సివిల్ పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులు శిక్షణ కోసం రానున్నారని తెలిపారు. పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ నిచ్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు శిక్షణ తరగతుల నిర్వహణకు అధికారులు కసరత్తు పూర్తి చేసిన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ శిక్షణా కేంద్రాలో 250 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. శిక్షణా కేంద్రంలోని కంప్యూటర్ లాబ్, గ్రంధాలయం, బ్యారెక్స్, బోజనశాల, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, తరగతి గదులు, విధ్యుత్ సరఫరా, అవుట్ డోర్, ఇండోర్ తరగతుల నిర్వహణ, ఇతర సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఏ ఆర్ఏసీపీ నర్సయ్య, పోలీస్ హౌసింగ్ బోర్డు డిఈ రామదాసు, ఏఈ రామ్ చందర్, ఆర్ఐ కామరాజు, తిరుపతి, సీఐ సర్వయ్య పాల్గొన్నారు.

## మహాలక్ష్మి 500 ల రూపాయల గ్యాస్ సిలిండర్ పథక తనిఖీలను త్వరితగతిన పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ విపి గౌతం**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ఈ పథకం కొరకు 3 లక్షల 20 వేల 605 దరఖాస్తులు రాగా, ఒక లక్షా 70 వేల 655 రేషన్ కార్డ్ డాటాబేస్ తో మ్యాపింగ్ అయివున్నట్లు ఆయన తెలిపారు. మిగులు ఒక లక్షా 49 వేల 950 దరఖాస్తులపై క్షేత్ర తనిఖీలు చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్ గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 34 మంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు, ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్ ను ఆధార్ తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్వో అంకుర్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఎస్వో విమల్, డిస్ట్రిబ్యూటర్లు కిరణ్, మనోజ్, వాసు, నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న మధిరలో ప్రజావాణి


- **జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్**



**తరంగాలు/ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా మధిర :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే సోమవారం ఫిబ్రవరి 12న మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రకటన పౌరసరఫరాల అధికారి నుండి వెలువడింది.

# సుబ్బారావు లాంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదు

- **ఆయన ఎంతో గొప్ప వ్యక్తి**
- **బతికినంత కాలం విలువలతో జీవించారు**
- **ఆయన నిర్దేశకత్వంలో ఎంతో మంది పీహెచ్ డి చేశారు**
- **వారి పవిత్రాత్మకు శాంతి కలగాలి**
- **తొట్టెంపూడి వెంకట సుబ్బారావు సంస్మరణ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి**





**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ తన మామ తొట్టెంపూడి వెంకట సుబ్బారావు బతికినంత కాలం ఎంతో విలువలతో జీవించిన గొప్ప వ్యక్తి అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుబ్బారావు సంస్మరణ సభ గురువారం హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని ఓ హొటల్ కాన్ఫరెన్స్ హాలులో జరగగా ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, సుబ్బారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బారావు అందించిన సేవలను, ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని వివరించారు. నా మామ అని కాదు గానీ సుబ్బారావు చాలా గొప్ప వ్యక్తి.. బతికినంత కాలం విలువలతోనే జీవించారు. ఇటువంటి వ్యక్తులు ప్రస్తుత సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తారని నామ నాగేశ్వరరావు చెప్పారు. తన జీవితంలో ఎంతో మందిని చూశాను. కానీ సుబ్బారావు లాంటి వ్యక్తిత్వం, మనస్తత్వం ఉన్న వారిని చూడడం చాలా ఆరుదుగానే భావిస్తున్నానని అన్నారు. ఏమీ ఆశించే మనిషికాదు.. లండన్ లో చదువుకుని ఇక్కడి కి వచ్చి ప్రొఫెసర్ అయిన తర్వాత ఆయన ఎంతో మంది పీ హెచ్ డీ విద్యార్థులను తయారు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు వారంతా సుబ్బారావు లేరని తెలిసి ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. తమది పెద్ద కుటుంబమని, ఆయన దగ్గరుండి ఎంతో ప్రేమతో అందర్నీ చూసుకునే వారని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చికిత్స సందర్భంలో మధ్యలో రికవరీ అయి వస్తారని అనుకున్నానని, కానీ ఈరోజు మన మధ్యలో లేరని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థి%శీ%చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకేయ, అధికార, అనధికార ప్రముఖులు తో పాటు నల్లమల వెంకటేశ్వరరావు, తాళ్లూరి జీవన్, కోనేరు చిన్ని, కనకమేడల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వరరావు ,చిత్తారు సింహాద్రి యాదవ్ , మోరంపూడి ప్రసాద్ , వాకదాని కోటేశ్వరరావు , చీకటి రాంబాబు , రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొని, సుబ్బారావు మృతికి సంతాపం తెలిపి, నివాలర్పించారు.

## 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి : సిఐటియు



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా :** 2024 ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని గురువారం నాడు వైరాలోనే బోడెపుడి వెంకటేశ్వరరావు భవన్ లో ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు,వైరా రూరల్ కన్వీనర్ బాజోజు రమణ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకుంటూ పని భారం మోపి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని నెల నెల వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని కరోనా సమయంలో ఆశా వర్కర్లకు అదనపు అలవెన్స్ లు ఇస్తామని ఇవ్వకుండా ఆశ వర్కర్లను మోసం చేసింది పనితో సంబంధం లేకుండా పిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో రేణుక,కోటేశ్వరి, ప్రమీల, మంగ, కృష్ణవేణి, వెంకటరమణ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి

- ఇంటి ముందు ఆడుకుంటుండగా ఘటన..
- బాలుడికి తీవ్ర గాయాలు..ఆసుపత్రికి తరలింపు..
- వీధి కుక్కల బెడద నుంచి రక్షించాలని మొర పెట్టుకుంటున్న స్థానికులు..



**తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి:** వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట పిల్లలు,పెద్దలపై దాడి చేస్తూ...రోజూ రోజుకు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంటి ముందు ఆడుకుంటున్న ఐదేళ్ల బాలుడిపై వీధికుక్కలు దాడి చేశాయి. జనగామ జిల్లా, నర్మెట్ట మండల పరిధిలోని మల్కాపేట గ్రామంలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంటి ముందు ఆడుకుంటున్న బానోతు బిజన్ అనే ఐదేళ్ల బాలుడిపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన బాలుడిని జనగామ ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే విధి కుక్కలు ఎక్కడ.. ఎప్పుడు.. ఎవరిపై దాడి చేస్తాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కలను నియంత్రించే విషయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు అందుతూనే ఉన్నాయి. ఓ వైపు ఫిర్యాదులు కొనసాగుతుండగానే.. మరోవైపు చిన్నారులపై కుక్కలు దాడి చేస్తున్న ఘటనలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీధి కుక్కల బెడద నుండి రక్షించాలని స్థానికులు అధికారులకు మొర పెట్టుకుంటున్నారు.

# మానవ తప్పిదాలతోనే 91% ప్రమాదాలు

- రహదారి భద్రత నిబంధనలు పాటించండి
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నాం
- సీఐ శివ ప్రసాద్
- తోగ్గూడెం గ్రామం వద్ద స్టాప్ డ్రమ్ములు అందించిన ఎంపీటీసీ సత్యం




**పినపాక/తరంగాలు:** మానవ తప్పిదాలతో 91 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సీఐ శివ ప్రసాద్ సూచించారు. గురువారం పినపాక మండలం తోగ్గూడెం గ్రామంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ రహదారి భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం డ్రైవర్లకు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రైవర్లు కంటి తనిఖీ చేసుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వారికి స్పష్టమైన దృష్టి ఉండాలనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ నెల 14 వరకు ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి ఎట్టిపరిస్థితుల్లో వాహనాలు నడుపకూడదని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని కోరారు. అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు గుర్తించి కారణాలు, తక్షణ నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, చెట్ల పొదల తొలగింపు, రేడియం బ్లింకర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో ప్రమాదాలను నివారించవచ్చన్నారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు రోడ్డుకు దూరంగా చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యం, స్థానికులు, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు

**స్టాప్ డ్రమ్ములు అందించిన ఎంపీటీసీ సత్యం**

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మేడారం వెళ్లే భక్తులకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తోగ్గూడెం గ్రామం మూలమలుపు వద్ద ఏర్పాటు చేయడానికి స్టాప్ డ్రమ్ములను ఎంపీటీసీ సత్యం స్థానిక సీఐ కు అందజేశారు. స్థానిక సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో మూలమలుపు వద్ద స్టాప్ డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ తమ వంతు బాధ్యతగా స్టాప్ డ్రమ్ములు అందించినందుకు ఎంపీటీసీని అభినందించారు.

## మద్యం దుకాణాలలో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలు




**పినపాక/తరంగాలు:** మద్యం దుకాణాలలో అన్ని రకాల బ్రాండ్లను అందుబాటులో ఉంచాలని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ పీ.కరంచంద్ మద్యం దుకాణదారులను ఆదేశించారు. గురువారం పినపాక మండలంలో గల రెండు వైన్ షాపులలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో ఉన్న రెండు వైన్స్? దుకాణాలు తనిఖీ చేసి స్టాక్ వివరాలు సేకరించారు. స్టాక్?లో తేడా కనిపిస్తే సంబంధిత వైన్స్ షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం స్టాక్ లేనట్లయితే వారిపై చర్యలు తప్పవని తెలిపారు. మేడారం జాతర సందర్భంగా అనేకమంది వచ్చే అవకాశం ఉందని అందరికీ అవసరమయ్యే రీతిలో బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. మద్యాన్ని బ్లాక్ చేసి అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాకు న్యాయం జరిపించండి

- మీడియాని ఆశ్రయించిన బాధితురాలు...



**తరంగాలు/వరంగల్ టౌన్:** తనకు జరిగిన అన్యాయాన్ని వార్తాపత్రికకు తెలిపిన బాధితురాలు తన మాటలలో చాతబోయిన సునీత %ష/శీ% నరేష్ గాంధీనగర్ ( కిషన్ నగర్ ) గ్రామస్తురాలను నా భర్త కరోనా ముందు కరోనా తో మరణించడం జరిగినది నా భర్త బతికున్నప్పుడు కిషన్ నగర్ లో ఉండబడిన ఇల్లు నా భర్త కొనుగోలు చేయడం జరిగింది. నా భర్త మరణించగా మృతదేహన్ని కిషన్ నగర్ లో ఉన్నటువంటి నా ఇంటికి తీసుకుని రావడం జరిగింది. దశదిన, మరియు సంవత్సరికం కార్యక్రమం అయిపోయాక ఇస్తాం అని చెప్పి కాలం గడుపుతూ వచ్చినారు. అదే నేను అడిగితే తోటపల్లి,గాంధీనగర్, కిషన్ నగర్ యాదవ సంఘం కుల పెద్ద మనుషుల మధ్య కూర్చొని నాకు నా యొక్క కూతురి కి న్యాయం చేయమని వేడుకోవడం జరిగింది. ఆ సందర్భంలో నాకు న్యాయం చేయకపోగా నా కూతురుని పెద్ద మనుషుల మధ్య అవమానించి ఒక చిల్లి గవ్వ కూడా ఇవ్వం అని పంచాయతీ మధ్యలో నుండి మా అత్త మరియు మా బావలు మరియు తోటి కోడళ్లు పంచాయతీ మధ్యలో నుండి వెళ్లిపోవడం జరిగింది. నేను న్యాయబద్ధంగా నా భర్త యొక్క ఇల్లు ను కోర్టు ద్వారా వచ్చినటువంటి తీర్పు ద్వారా మా గ్రామ కార్యదర్శి నాకు మ్యుటేషన్ చేయడం జరిగింది. దానిలో ఎటువంటి రాజకీయ నాయకుల మరియు అధికారుల జోక్యం లేదు. ఎటువంటి ఒత్తిడి లేకుండానే మార్పిడి చేశాను. అనే గ్రామ కార్యదర్శి స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం జరిగింది. దయచేసి మా అత్త మరియు బావలు చేసే విష ప్రచారాల వలన నేను మరియు నా కూతురు నడిరోడ్డు మీదికి రావడం జరిగింది. దయచేసి ఇకనైనా విష ప్రచారాలు మానుకొని నాకు మరియు నా కూతురికి రావలసినటువంటి ఆస్తి అయినటువంటి 13 ఎకరాల నర భూమి మరియు గోదావరిఖనిలో ఉన్నటువంటి ఇంటిలో మా యొక్క వాటా ఇవ్వాల్సిందిగా మీకు రెండు చేతులు జోడించి వేడుకో%శీ%టున్నాను.దయచేసి నా యొక్క కూతురు భవిష్యత్తుని కాపాడాలని అందరికీ తెలుపుతున్నానన్నారు.

# అర్పణపల్లి మన్నెకుంట చెరువు కబ్జాను పరిశీలించిన కేసముద్రం తహసీల్దార్

- సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం మన్నెకుంట చెరువు ను కబ్జా చేసారని జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో పిర్యాదు చేసిన అర్పణపల్లి గ్రామం యూవకుడు
- ఎఫ్ టి ఎల్ , భాపర్ జోన్ అక్రమనకు గుర్తైందని గుర్తుంచిన అధికారులు





**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామం శివారు లో ఉన్నా సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం పక్కనే ఉన్నా మన్నెకుంట చెరువు ను కబ్జా చేసారని అర్పణపల్లి గ్రామానికి చెందిన యూవకుడు గంధం భరత్ జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఆధారాలతో పిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే చెరువులను కబ్జా కు గురి కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వెంటనే స్పందించిన కేసముద్రం తహసీల్దార్ దామోదర్ గురువారం అర్పణపల్లి గ్రామ శివారులో ఉన్న సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు ను, మన్నెకుంట చెరువు ను సర్వేయార్, శ్రవణ్ ఇరిగేశన్ ఏ ఈ, సాయితేజ లతో పరిశీలించడం జరిగింది వెంటనే ఎఫ్ టి ఎల్ పరిధిలో, భాపర్ జోన్ పరిధిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను, బోరు బావిని, రాళ్లను, కంకర మెటీరియల్ ను తొలిగించాలని సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం కు నోటీసులు జారీ చేస్తామని కేసముద్రం తహసీల్దార్ తెలపరు.

**నష్టపోయిన రైతుకు నేటికీ పరిహారం అంద లే...**

సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు మైనింగ్లో భారీ బాంబుల బ్లాస్టింగ్ జరగడంతో క్రషర్ పక్కనే ఉన్న వ్యవసాయ బావి పేలుళ్ల శబ్దానికి 20 ఓడల గల వ్యవసాయ బావి పూర్తిగా ధ్వంసం కాగా గతంలో నష్టపైన ఆ బావి రైతు గంధం సంతోష్ కేసముద్రం తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా క్రషర్ మిల్లు యజమానులు 30 వేల రూపాయలు నష్టపరిహారం



కట్టిస్తామని హామీ ఇచ్చారని బాధిత రైతు తెలిపారు. కానీ నేటి వరకు నష్టపోయిన రైతుకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోగా పైగా బెదిరింపులకు దిగుతున్నారని పరిశీలనకు వచ్చిన తహసిల్దార్ కు విన్నవించుకోవడం జరిగిందని బాధిత రైతు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని మెజార్టీతో గెలిపించాలి

**మానుకోట పార్లమెంట్ బిజెపి దే... జిల్లా అధ్యక్షులు వైవి రావు**



**తరంగాలు/కేసముద్రం/:** గురువారం కేసముద్రం మండలంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షుడు పొదిళ్ల నరసింహారెడ్డి, అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ముఖ్య దేశం ఇటీవల మానుకోట బీజేపీ నూతన జిల్లా అధ్యక్షునిగా యా లమంచిలి వెంకటేశ్వరరావు నియమితులైన సందర్భంగా కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు మండల కార్యవర్గ సభ్యులు వివిధ మోర్చా పదాధికారుల పరిచయ కార్యక్రమం మరియు అతి త్వరలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మానుకోట పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మానుకోట బిజెపి జిల్లా అధ్యక్షులు వైవి రావు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నేను ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా మీ సొంత వ్యక్తి లాగా ఉండి నేనున్నానంటూ ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించినారు పోలీసు సంబంధించిన సమస్యలు ఉన్న రెవిన్యోకు సంబంధించిన సమస్యలు ఉన్న వైద్య పరమైన సమస్యలున్న నాకు తెలియపరచిన వెంటనే స్పందించి మీ ముందు నిలబడి నేను తప్పక పనిచేసేంతవరకు నిష్క్రమించనని హామీ ఇచ్చినారు నేను ఒక సంఘ పరివార్ నుండి మీ ముందుకు వచ్చిన విశ్వహిందూ పరిషత్ లో అనేక కార్యక్రమాలు చేపట్టిన నాకు రాజకీయంగా ఎలాంటి లబ్ధి కోసం స్వార్థం కోసం రాలేదు. భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారి యొక్క కష్టసుఖాలలో పాలుపంచుకోవడం కోసం రాజకీయాల్లోకి వచ్చినాను అని వైవి రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య మండల ప్రధాన కార్యదర్శులు గాంతి వెంకట్ రెడ్డి బోగోజు నాగేశ్వర చారి సీనియర్ నాయకులు వోలం శ్రీనివాస్ రడం వెంకన్న జమ్మల గోపాల్ రెడ్డి కొండపల్లి మహేందర్ రెడ్డి లంకలపల్లి శ్రీనివాస్ బచ్చు లక్ష్మీనారాయణ కాటం వెంకట్ రెడ్డి ఉప్పునూతల రమేశ్ వేముల సతీష్ రెడ్డి జూలకంటి తిరుపతిరెడ్డి బండి వెంకన్న బానోతు సంపత్ వేల్పుల ఐలయ్య కొండ్రెడ్డి వీరారెడ్డిప్ చంద్రకళ మంగిశెట్టి నాగయ్య సింగంశెట్టి మధుకర్ తుమ్మ కుమార్ సునీల్ బెజ్జం సురేష్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పి నీటిని విడుదల చేయాలని వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందచేత

-సకాలంలో నీటిని విడుదల చేసి రైతన్నను ఆదుకోండి.

విద్యార్థి ఉద్యమనాయకుడు కామగోని శ్రావణ్



**తరంగాలు/కేసముద్రం/:** ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ నుండి కాకతీయ కెనాల్ యొక్క ఉప కాల్వ ఐన డిబిఎం-40 గుండెగ గ్రామం నుండి రాజనపల్లి,అర్పనపల్లి గ్రామాల మీదుగా లక్ష్మీపురం గ్రామ చెరువు వరకు ఉంటుంది. ప్రస్తుతం ఈ కెనాల్ లో నీరు రాకపోవడం వలన అర్పనపల్లి, కాట్రపల్లి, తీగలవేణి, నాయకపల్లి, లక్ష్మీపురం తదితర గ్రామల చెరువులు నిండక రైతన్నలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున వెంటనే ఆయా చెరువులలోకి నీరు చేరే విధంగా సంబంధిత అధికాలతో మాట్లాడి ఆయా చెరువులలోకి నీరుని నింపేవిధంగా కృషి చేయాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు కామ గోని శ్రావణ్ మాట్లాడుతూ ఇప్పటికే రైతులు వరినాట్లు వేస్తున్నారు. రానున్న వేసవికాలంలో రైతన్నల పంటలు ఎండిపోకుండ సకాలంలో నీటిని విడుదల చేసి అన్నదాతలు నష్టపోకుండా చూడాలని వారు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన సంతోష్



**తరంగాలు/ఆత్మకూర్:** ఆత్మకూర్ సీఐగా ఆర్.సంతోష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రవిరాజు వీఆర్కు బదిలీ కావడంతో ఆ స్థానంలో సంతోష్ ను నియమించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకు ండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. ప్రజల రక్షణకోసం నిరంతరం పనిచేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## బొడ్డుచింతలపల్లి గ్రామ పంచాయతీను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**వరంగల్, 8 ఫిబ్రవరి2024**: వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామ పంచాయతీను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను ఆమె పరిశీలించారు. గ్రామంలో నర్సరీ, పల్లెప్రకృతి వనం, క్రీమిటోరియం, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. 2024-25 గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను, నిర్వహిస్తున్న నర్సరీను పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. గ్రామంలో గల వైకుంఠధామం, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్ లను కలెక్టర్ పరిశీలించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామంలోని అన్ని ఇళ్లకు స్వచ్ఛ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మాండల ప్రత్యేక అధికారి , ఎంపిడిఓ, ఎంపిఓ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా ఓటర్ల తుది జాబితా ప్రచురణను గుర్తింపు విడుదల



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** :హనుమకొండ జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటర్ జాబితా ప్రచురణపై గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ,ఓటర్ల వివరాలతో కూడిన సీడీలను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు నియోజకవర్గాలైన పరకాల,వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలలో 5లక్షల 4వేల 64మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఇందులో పరకాల నియోజకవర్గంలో 2లక్షల 22వేల 266మంది ఓటర్లు ఉన్నారని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2 లక్షల81 వేల 798 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ జాబితాలో ఎన్నారై,సర్వీస్ ఓటర్లు జిల్లాలో 221మంది ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో 7 లక్షల11 వేల 620 జనాభా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 18-19 ఏళ్ల వయసున్న ఓటర్లు 11807 ఉన్నారని, 20-29 ఏళ్ల వయసు వారు 94058, 30-39 ఏళ్ల వయసు వారు 119733, 40-49 ఏళ్ల వయసున్న ఓటర్లు 111972, 50-59 ఏళ్ల వయస్సు కలిగిన వారు 80402మంది, 60-69 ఏళ్ల వయసు కలిగిన వారు 50084మంది, 70-79 ఏళ్ల వయసు ఉన్న ఓటర్లు 26925, 80 ఏళ్ల వయసు పైబడిన ఓటర్లు 9083 ఉన్నారని, మొత్తంగా 5 లక్షల 4 వేల 64మంది ఓటర్లు జిల్లాలో ఉన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్,ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ ఎ.వి. ఎన్. వి.ప్రసాద్ రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు,రావు అమరేందర్ రెడ్డి,ప్రవీణ్,శ్యాం కుమార్, సయ్యద్ ఫైజుల్లా, ప్రభాకర్ రెడ్డి,రజనీకాంత్, మణి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కమిషనర్ తో దుష్ప్రవర్తన చేసినందుకు పెరుమాండ్ల లక్ష్మణ్ పై కేసు నమోదు

**తరంగాలు /వరంగల్ ప్రతినిధి** బల్దియా కమిషనర్ తో దుష్ప్రవర్తన చేసినందుకు పెరుమాండ్ల లక్ష్మణ్ పై కేసు నమోదు అయ్యింది. చెరువుల పరిరక్షణ కమిటీ సామాజిక కార్యకర్త అని చెప్పుకుంటున్న పెరుమండ్ల లక్ష్మణ్,అట్టి సంస్థ పేరు మీద కాగితంపై సొంతంగా వారే రిజిస్టర్ అయినట్లుగా సృష్టించుకోవడం జరిగిందని, వీరికి అధికారికంగా కలెక్టర్ నుండి గాని రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని ఇతర ఉన్నతాధికారుల నుండి గాని ఏలాంటి అనుమతులు లేవని, సదరు కమిటీ పైన చెలామణి అవుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని రెగ్యులర్ గా వీరి పైన ఫిర్యాదులు వస్తున్నాయని,చెరువుల పరిధి లో గల ఎఫ్ టి ఎల్ (బఫర్ జోన్)లోపల అమాయక ప్రజల తో కొత్తగా ఇల్లు కట్టుంటున్నా యజమానుల ను బెదిరించి పెద్ద మొత్తం లో డబ్బులు గుంజుతూ మోసం చేస్తున్నారని తమ దృష్టికి రాత పూర్వకంగా పిర్యాదులు అందాయని, సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి)కార్యక్రమం లో భాగం గా నగరం లోని రెండు చెరువుల్లో వ్యర్థాలు తొలగించాలని అధికారులను వారు కోరడం జరిగిందని,అట్టి అంశం పట్టణ ప్రగతి గ్రాంట్ కింద రాష్ట్ర పరిధి లో బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల కాంట్రాక్టర్ నుండి ఆలస్యం జరుగుతుందని తెలియజేయడం జరిగిందని,ఇట్టి సమస్య కు సత్వర పరిష్కారం చూపడానికి జిల్లా మంత్రులు,అధికారుల దృష్టి కి తీసుకువెళ్లడం వల్ల నిధుల విడుదల సులభం అవుతుందని తద్వారా వెంటనే పరిష్కారం జరుగుతుందని సూచించడం జరిగిందని,అందుకు ప్రతిస్పందనగా వారు మేమెందుకు అడగాలి? మీరెందుకు ఉన్నారు? అంటూ దురుసుగా ప్రవర్తించారు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు వరుస సంఖ్య ప్రకారం దరఖాస్తులు అందజేస్తుంటే సదరు వ్యక్తులు అట్టి క్యు ను నెట్టుకుంటూ వచ్చి దరఖాస్తు దారులకు ఇబ్బంది కలిగించారని, ఇదేతరహా ప్రవర్తనను గత ప్రజావాణి కార్యక్రమం లో కుడా పునరావృతం చేశారని, ప్రజావాణి కార్యక్రమం అనునది ప్రజలందరికీ సమానమే అని,వ్యక్తిగత విషయాల ప్రస్తావన తెచ్చి ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం ఒక అలవాటుగా మారిందని, పెరుమండ్ల లక్ష్మణ్ అను అతను వచ్చి బల్దియా కమీషనర్ ను ఏకవచనం తో సంబోధించడం, ప్రభుత్వ విధులను ఆటంక పర్చారని, స్మార్ట్ సిటీ సంబంధ పనుల పై ఫిర్యాదు చేస్తూ అందరి ముందు 4-5 గురు అధికారుల పేర్లను ప్రస్తావిస్తూ వీరందరూ అవినీతి పరులంటు పేర్కొనడమే కాకుండా ఉద్యోగులందరూ అవినీతి పరులని పలుకుతూ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా బ్లాక్ మెయిలింగ్కు పాల్పడడం చేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని కమీషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో పోలీసులు ఐ పి సి 353 ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నెం. 36/2024 నమోదు చేసినట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు.

# మత్తు పదార్థాల రహిత జిల్లాగా వరంగల్ జిల్లాను తీర్చిదిద్దుదాం

- **మద్యం,మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాన్నీ సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా**





**తరంగాలు /వరంగల్ ప్రతినిధి:** మద్యం,మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాన్నీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ మద్యం,మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాన్నీ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గురువారం దేశవ్యాప్తంగా 41 మద్యం,మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాలను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంత్రి డా. వీరేంద్రకుమార్ వర్చువల్గా ప్రారంభించగా, ఎంజీఎంలోని కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబరీష్ కిశోర్ ఝా,ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి , రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పంపిన సందేశాన్ని ఆసుపత్రి పర్యవేక్షకులు చంద్రశేఖర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా మహిళ,పురుషులకు వేర్వేరుగా చికిత్స అందించడానికి పది పడ కల చొప్పున వార్డు ఏర్పాటు చేసిన వార్డులను కలెక్టర్,సిపి లు ప్రారంభించి చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఎంజీఎం ఆసుపత్రిలో 50 బెడ్స్ తో మానసిక వైద్యశాల వార్డుతోపాటు మత్తు పదార్థాలకు బానిసలకు చికిత్సలు అందించడం జరుగుతున్నదని,డ్రగ్స్ ఆల్కహాల్,టొబాకో బానిసలు సేవలుసద్వినియోగం చేసుకునేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. ఈ కేంద్రంలో మద్యానికి,మాదక ద్రవ్యాలు(గంజాయి, డ్రగ్స్ నల్లమందు) లకు అలవాటుపడి బాని సలైన వారికి కౌన్సెలింగ్,చికిత్స అందిస్తామన్నారు. అవసరమైన వారిని ఆసుపత్రిలో చేర్చుకొని చికిత్స. మందులు ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. గత సంవత్సరం 210 మందికి ఈ వార్డులో చికిత్స అందించడం జరిగిందని,మత్తు పదార్థాలకు బానిసలైన చాలా కుటుంబాలు చికిత్సలు తీసుకోవడానికి ముందుకు రావడానికి సంకోచిస్తున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా జిల్లా సంక్షేమ శాఖ మెప్మా సమన్వయంతో స్వయం సహాయక సంఘాల గ్రూపులసహకారంతో వారిలో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ సహకారంతో మెడికల్,ఫారెస్ట్,పోలీస్ సమన్వయంతో అవగాహన కల్పించి వారికి చికిత్సలు అందించడంతో పాటు మత్తు పదార్థాలు సరఫరా కాకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలు బానిసలైన వారు ముందుకు వచ్చి చికిత్స తీసుకొని ఉత్తమ పౌరులుగా బయటకు బయటకు వచ్చి సమాజంలో ఒక వ్యక్తిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గతంలో తాను ఎస్పీ గా పని చేసినప్పుడు ఇక్కడ గుడంబా సమస్య ఉండేదని,ఇప్పుడు యువత గంజాయికు బానిసలుగా మారుతున్నారని అన్నారు. మెడికల్,పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు బాధితులకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు. 90% రోగాలు పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల వస్తున్నాయని హార్ట్ ఎటాక్ లివర్ డ్యామేజ్, నరాలు సంబంధించిన వ్యాధులున్నాయని,రైతులు గమనించి పండించొద్దని కోరారు. అంతకు ముందు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పంపిన సందేశాన్ని ఎంజీఎం సూపరిండెంట్ ఆ చదివి వినిపిస్తూ.... ఎంజీఎం అభివృద్ధిని ముఖ్యంగా ఒక వరంగల్ బిడ్డగా నేనెప్పుడూ కోరుకుంటాను ఎంజీఎం నాకెప్పుడూ ప్రత్యేకము యువత ఎందరో నేడు ఈ వ్యసనాలకు బానిస కావడం వలన వారి కుటుంబాలు ఆగమవుతున్నాయి ఈ సమస్యలపై సరైన శిక్ష లభించడం ఎంతో అవసరం నా సొంత నిధుల నుండి కూడా నేను ఈ సౌకర్యానికి మరింత ఆర్థిక సహాయం అందిస్తాను ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోండి. ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని గత ప్రభుత్వం కెఎంసి మానసిక ఆరోగ్య విభాగానికి కేంద్రం అందించిన 12 కోట్ల నిధులను 2018 నుంచి విడుదల కాకుండా జాప్యం చేసి అభివృద్ధిని అడ్డుకుందని ఈ నిధులను విడుదల చేయడానికి ప్రయత్నం చేసి మానసిక ఆరోగ్య చికిత్స అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని మానసిక ఆరోగ్య విభాగాన్ని సందర్శిస్తానని మంత్రి అన్నారు. అనంతరం గంజాయి రహిత జిల్లాగా చేయుటకు తమవంతు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరిండెంట్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి శారద, మానసిక వైద్య నిపుణులు శ్రీనివాస్, కేఎంసి ప్రిన్సిపల్ మోహన్ దాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మేడారం మహా జాతరను గిరిజన సాంప్రదాయాల ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహిస్తాం

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తరంగాలు /ములుగు జిల్లా ప్రతినిది**

గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మేడారంలోని హరిత హెూటల్ సమావేశ మందిరం లో మీడియా ప్రతినిధులతో " మీడియా ఇంటరాక్షన్ " కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా రద్దీ ప్రాంతాలలో గిరిజన ప్రత్యేక పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో నిరంతరం పారిశుధ్య పనులు జరిగిన నాలుగువేల మంది పారిశుధ్య కార్మికులను అందుబాటులో ఉంచామని వీరితోపాటు ఐటిసి,సింగరేణి, సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక యంత్రాల ద్వారా కూడా పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. యానిమల్ కంపోజ్, టాయిలెట్ వేస్టేజ్ ప్రాసెసింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జాతరలో వేస్టేజ్ గల్ఫర్స్ సంఖ్య పెంచామని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 14 క్లస్టర్, 279 యూనిట్స్ ద్వారా 5,532 టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా 230 కొత్త బోర్ వెల్స్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జంపన్న వాగు లోతట్టు ప్రాంతాలలో, రద్దీ ప్రదేశాలలో గజ ఈతగాలను ఏర్పాటు చేశామని, జాతర సమయంలో 14 - 16 తేదీన లక్నవరం సరస్సు నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు వైద్యశాఖ నుంచి 30 ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ అంబులెన్స్ ను ఏర్పాటు చేశామని,ఆర్ టి సి మహిళ సిబ్బందికి టికెట్ కౌంటర్స్ వద్ద ప్రత్యేక వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతరకు వచ్చే భక్తులకు 6000 బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ... పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జాతరలో 14 వేల మంది పోలీస్ సిబ్బంది ఏర్పా టు చేశామని తెలిపారు. జాతరలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా ట్రాఫిక్,క్రైమ్,భక్తుల రద్దీ కంట్రోల్ చేయడం జరిగింది అన్నారు. వనదేవతలను తీసుకొచ్చే సమయం లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని రోప్ పార్టీ ద్వారా దేవతల ప్రతిష్టకు భంగం కలగకుండా క్రౌడ్ కంట్రోల్ చేయడానికి ప్రత్యేక టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. జాతరలో 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలిస్తామని, వీఐపీ,వీవీఐపీల దర్శనం వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తా మని జాతరకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తు న్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, పాల్గొన్నారు

## సమాజ పరివర్తనలో అంచెలంచలుగా ఎదిగిన కందాళ శోభక్క

**- అరుణోదయ విమలక్క**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:**కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ కందాల శోభారాణి యాది సభలో గురువారం రోజున హనుమకొండ పట్టణంలోని కేయూ రెండవ గేటు వద్ద విజయ గణపతి కాలనీ నందు గల డాక్టర్ కందాల శోభారాణి గృహమునందు మొదటి యాది సభ ఘనంగా నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అరుణోదయ విమలక్క మాట్లాడుతూ శోభతో తనకున్న అనుబంధం, తను విద్యార్థి దశ నుండి ఎదుర్కొన్న సమస్యలు, సాధించిన విజయాలు,సాహితీ రచనలతో సామాజికంగా చైతన్యపరిచిన విధానాన్ని, హక్కుల సభల్లో వక్తగా తను సేవలు అద్వితీయమని కొనియాడారు శోభక్క భౌతికంగా తమతో లేనందున జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం అనిశెట్టి రజిత ప్ర.ర.వే.,వీరసం కళావతి,



కే.యు ప్రొఫెసర్ వై వెంకయ్య, సి ఎం ఎస్ అనిత,ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రజా ఫ్రంట్ బి రమాదేవి,డిటిఎఫ్ లింగా రెడ్డి, సిఐటియు రామ, డీజే బాసోజు లక్ష్మీనరసింహ, కేయూ ప్రొఫెసర్ టి.శేషు మాట్లాడుతూ శోభక్క ఆశాలను తను అనుసరించిన విప్లబంధాను ఇంకా విస్తృత పరచవలసి ఉందని అలాగే కాకతీయ విశ్వవిద్యాలయంలో బుర్ర రాములు బాలగోపాల్ సార్ల తర్వాత అంతగా శోభక్క ఎదిగిందని యాదికి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు అలాగే విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేరళ ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వ వివిక్షను నిరసిస్తూ అంబెడ్కర్ విగ్రహం వద్ద సిపిఎం నిరసన

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** కేరళ ప్రభుత్వం పట్ల బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు హనుమకొండ అంబెడ్కర్ విగ్రహం వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ.., కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందాని ఆయన అన్నారు. దేశానికే పరిపాలనలో ఆదర్శంగా ఉన్న కేరళ ప్రభుత్వంపై బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో మితిమీరిన రాజకీయ జోక్యం, వివక్ష చూపిస్తుందని విమర్శించారు. గతంలో కోవిడ్ విపత్తు వచ్చినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్న కేరళ ప్రభుత్వానికి రాష్ట్రానికి చేయాల్సిన సహాయ సహకారాలు అందించకుండా మొండి చేయి చూపిందని, అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్,మంద సంపత్, జి.రాములు,డి.భాను నాయక్, నాయకులు ఎన్ .కిషోర్, కె.కుమార్,యాకయ్య,%ణ%. రాజేందర్,వల్లెపు లింగమూర్తి, రాజు,కుమార్,పుల్ల అశోక్, ఓరుగంటి సాంబయ్య, కొమురెల్లి,కూస రాజేష్,జగన్, ఎం.రమాదేవి,విజయ, సునీత,సమ్మక్క,లచ్చుమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.